

# సూర్య


నేటి దినపత్రిక
www.suryaa.com

అనంతపురం శ్రీ సత్యసాయి

శనివారం | 26 ఏప్రిల్ 2025 | పేజీలు 12




గుత్తి రోడ్డు శ్రీ దుర్గా మారుతి కార్ల షోరూం పక్కనే.. దాదాపు 100 కోట్ల బిల్డింగ్ ప్రాజెక్ట్.. ఇందులో అనంతపురం అర్బన్ కు చెందిన ఓ ముఖ్య రాజకీయ నేత భాగస్వామి. ప్రభుత్వానికి భారీ మొత్తంలో చెల్లించాల్సిన పన్నును ఎగ్గొట్టి, అక్కడక్కడ మామూళ్లతో దిగ్గొట్టి, అడ్డదిడ్డంగా అనుమతులు పొందారని సమాచారం.

# అంతా మంచోళ్లేనా..

# మేత రాయుళ్లు ఎవరు!?

14% పన్ను దారి మళ్లిస్తున్న పట్టించుకోని విజిలెన్స్, ఏసీబీ

అపకీర్తిని మూటగట్టుకుంటున్న ముఖ్య పాలకులు, అధికారులు

ప్రభుత్వ ఆదాయానికి ఆగని రూ. కోట్ల గండికొట్టుళ్లు..

అనంతలో ఎటు చూసినా అక్రమ నిర్మాణాలే

ఎమ్మెల్యే మంచోరే.
మేయర్ మంచోరే.
నగరపాలక కమిషనర్ మంచోరే.

వీరందరి ఆదేశాల మేరకు పనిచేస్తున్న నగరపాలక ప్లానింగ్ లోని టీపీవో, ఇంచార్జ్ అసిస్టెంట్ సిటీ ప్లానర్ శిరీషా ఇంకా ఇంకా చాలా చాలా మంచోరే. ఇక మన జిల్లా కలెక్టర్ అందరికన్నా చాలా మంచోరే. తప్పు చేస్తే దొరికి పోతామని ప్రభుత్వ అధికారుల్లో భయం పుట్టించే విజిలెన్స్, ఏసిబి అధికారులు మంచోరే. ఇక్కడ అందరూ మంచోరే. మరి ప్రభుత్వ ఖజానాకు చేరాల్సిన రూ. కోట్ల ఆదాయానికీ గండి కొడుతూ ముంచుతున్నది ఎవరు?

అనంతపురం, మేజర్ న్యూస్ ( నెట్వర్క్):



తెప్పలు తెప్పలుగా అక్రమ నిర్మాణాలకు ప్రోత్సాహింపు



కృష్ణాజలాలతో బీటీపీకి

## పూర్వ వైభవం తెస్తాం

### బీటీపీ రైతులకు కాలవ భరోసా

రాయదుర్గం, మేజర్ న్యూస్: జీడిపల్లి రిజర్వాయర్ నుండి కృష్ణాజలాలు తీసుకువచ్చి బీటీ ప్రాజెక్టుకు పూర్వవైభవం తెస్తామని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు రైతులకు భరోసా ఇచ్చారు. వర్షాధారంతో ప్రాజెక్టుకు చేరిన వరద నీటితో బీటీపీ కింద ప్రస్తుత సీజన్లో సాగైన పంట పొలాలను కలుగోడు గ్రామం వద్ద శుక్రవారం ఆయన సందర్శించారు. వరిపంట దిగుబడిపై సంబంధిత రైతులు, వ్యవసాయాధికారులతో ముచ్చటించారు. ఎకరాకు 45 నుండి 50 బస్తాల ధాన్యం రావచ్చని రైతులు వివరించారు. ఈసారి చివరి ఆయకట్టుకు కూడా నీటిని తీసుకెళ్లడం జరిగిందని, సాగుదారులు ఆనందంగా ఉన్నారని కాలవ అన్నారు. బీటీపీకి కృష్ణాజలాలను తరలించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 2018లో రూ.968 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. వెంటనే కాలవ తవ్వకాలు చేపట్టినట్లు తెలిపారు. అయితే జగన్ పాలనలో తట్టెడు మట్టి కూడా వేయకుండా రైతులను మోసం చేశారని ఆరోపించారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల లోపు మిగిలిన పనులు

మిగతా 3లో




స్వచ్ఛ ఆంధ్ర అమలులో..

## వినోద్ ఉత్తమం

### పవన్ చేతుల మీదుగా అవార్డుపై ప్రశంసల వెల్లువ




అనంతపురం, మేజర్ న్యూస్ : స్వచ్ఛ ఆంధ్ర రాష్ట్రస్థాయి కార్య క్రమాల అమలులో అనంతపురం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ కు ఉత్తమ అవార్డు లభించింది. అది కూడా ఈ అవార్డును జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా మంగళగిరిలో జరిగిన ఓ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చేతుల మీదగా ఈ అవార్డును జిల్లా కలెక్టర్ అందుకున్నారు. ఈ సందర్భంగా పవన్ గత ప్రభుత్వం పంచాయతీ నిధులను దుర్వినియోగం చేయడాన్ని తప్పు పట్టారు. జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ కు రాష్ట్రస్థాయిలో ఈ ఉత్తమ అవార్డు లభించడంపై సర్వత్ర అన్ని వర్గాల్లో ఆనందం విరిసిందని చెప్పవచ్చు.



ప్రధానమంత్రి నేతృత్వంలో

## దేశం అభివృద్ధి పథంలో పయనిస్తోంది

### కేంద్ర ఆర్థిక శాఖ సహాయ రాష్ట్ర మంత్రి పంకజ్ చౌదరి

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో దేశం అభివృద్ధి పథంలో పయనిస్తుందని కేంద్ర ఆర్థిక శాఖ సహాయ రాష్ట్ర మంత్రి పంకజ్ చౌదరి పేర్కొన్నారు.

08

భారత ఆత్మపై

## దాడిని ఉపేక్షించం..




**మృతుల కుటుంబాలకు అండగా నిలుస్తాం...**

**ముష్కర మూకల తాట తీస్తాం...**

**జనసేన జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్**

**అనంతపురం సప్తగిరి సర్కిల్ లో భారీ మానవహారం నిర్మాణం**

అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి

జమ్మూ కాశ్మీర్ పహల్గావ్ లో జరిగింది పర్యాటకులపై దాడి కాదని.. అది భారత ఆత్మపై జరిగిన దాడిగా ఎన్డీఏ ప్రభుత్వం పరిగణిస్తోందని.. ఇలాంటి ఉగ్ర దాడులను ఉపేక్షించే పరిస్థితి లేదని జనసేన జిల్లా అధ్యక్షులు, అహుడ చైర్మన్ టిసి వరుణ్ ఉద్ఘాటించారు. జనసేన అధ్యక్షులు, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు మూడు రోజుల పాటు సంతాపదినాలు నిర్వహిస్తున్న విషయం విధితమే. అందులో భాగంగా మూడవ రోజు శుక్రవారం జనసేన జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్ ఆధ్వర్యంలో స్థానిక సప్తగిరి సర్కిల్ కూడలిలో భారీ మానవహారం నిర్మించారు. ఈ సందర్భంగా వరుణ్ మాట్లాడుతూ... దేశ సమగ్రత శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ఎలాంటి చర్యలను ఎన్డీఏ ప్రభుత్వం సహించదన్నారు. ప్రపంచమే ఊహించని రీతిలో గుణపాఠం చెప్పి తీరుతామన్నారు. ఈ దుర్ఘటనలో మృతిచెందిన ప్రతి కుటుంబానికి ఎన్డీఏ ప్రభుత్వం

02

## ఓబులాపురం మహాలక్ష్మికి ప్రత్యేక పూజలు



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండలంలోని ఓబుళా పురం సమీపాన ఉన్నా మహాలక్ష్మి అమ్మవారు ఆశ్రమము నందు శుక్రవారం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు అర్చకులు తెలిపారు. ఈ సందర్భంగా ఉదయం నుంచి అమ్మ వరకు కుంకుమార్చన, గంగపూజ, గోపూజ, ప్రత్యేక హోమాలు విశేషమైన పూజలు నిర్వహించినట్లు ఆలయ ఆశ్రమ అధిపతి రఘు ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం భక్తులకు అన్నసంతర్పణ చేసినట్లు పేర్కొన్నారు.

## కాశ్మీర్ ఘటనపై ముస్లిం మైనార్టీల ప్రత్యేక ప్రార్థనలు



పామిడి, మేజర్ న్యూస్: పట్టణంలోని బొడ్రాయి వద్ద గల ఖిల్లా జామియా మసీద్లో శుక్రవారం బీకే రహీంసాబ్ ఆధ్వర్యంలో కాశ్మీర్ పెహల్గామ్ ఘటనపై ముస్లిం మైనార్టీలు ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు. ఈ సందర్భంగా ముస్లిం మైనార్టీలు నల్లబ్యాడ్జీలు ధరించి నమాజు చదివారు. తీవ్రవాదుల చేతిలో మరణించిన వారి కోసం ప్రార్థనలు, దువా చేశారు. తీవ్రవాదులను కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## సిమెంట్ రోడ్డు వేశారు... కాలువలు మరిచారు

**- కనీసం శుభ్రం కూడా చేయరు - ఇలా ఉంటే రోగాలు రావా?**



కణేకల్లు, మేజర్ న్యూస్ : కణేకల్ మండల కేంద్రంలోని మటన్ మార్కెట్ వద్ద సిమెంట్ రోడ్డు వేసి ఎనిమిది నెలలు గడిచిన కానీ రోడ్డు ప్రక్కన డ్రైనేజ్ వేయడం మర్చిపోయారు అధికారులు. దీని వలన చాలా ఇబ్బందికరంగా మారింది అక్కడ ఉన్న కాలనీ వాసులకు. ఆ డ్రైనేజ్ మురికి నీరు పోలేక అందులో నుండి దోమలు బెడద ఎక్కువయింది. ఈ దోమల వల్ల అనేక రోగాలు సోకే అవకాశాలు ఉన్నాయి. రోడ్డుకు మురికి కాలువలు లేని కారణంగా ఇరువైపులా ఎలుకలు పందికొక్కులు మట్టిని తోడుతున్నాయి. ఈ రోడ్డు మీద ట్రాక్టర్లు ఆటోలు తిరిగిన చోట రోడ్డు డ్యామేజ్ అవుతున్నది అని ఆ కాలనీవాసులు తెలిపారు. రోడ్డు ఇరువైపులా మురికి నీరు చేరడంతో ఇక్కడ దోమలు ఎక్కువగా వస్తున్నాయి. దీని వల్ల అనేక రోగాలు వస్తున్నాయి. దీన్ని పట్టించుకునే వారు ఎవరు లేరు. ఈ డ్రైనేజీ గురించి గ్రామ పంచాయతీ అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదు, ఇటువైపు చూడడం కూడా లేదని అని కాలనివాసులు చెబుతున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి ఈ సిమెంట్ రోడ్డు పక్కన మురికి నీరు పోయే కాలువలను నిర్మించాలని ఆ కాలనీ వాసులు కోరుతున్నారు.



## హెచ్ఎంఐఎస్, ఆర్సిహెచ్ పోర్టల్ నిర్వహణపై శిక్షణ

గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : గుంతకల్లు మండల రెవెన్యూ డివిజన్ నందు ఉన్న పి హెచ్ సి ఏఎన్ఎం లు మరియు సిహెచ్ఓ లకు హెచ్ఎంఐఎస్ మరియు ఆర్సిహెచ్ పోర్టల్ నిర్వహణ పై శిక్షణ కార్యక్రమాన్ని ప్రభుత్వ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ నందు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శిక్షణ అధికారిగా జిల్లా గణాంక అధికారి మహమ్మద్ రఫీ, డి.పి.ఓ కిశోర్ కుమార్ పాల్గొన్నారు. మెడికల్ ఆఫీసర్ డా ప్రవీణ్ పిహెచ్సి బేతాపల్లి, డా నవీన్ బాబు పి.హెచ్.సి నాగభూషణం, డా వెంకటేష్ నాయక్ పి.హెచ్.సి రాకెట్ల మరియు ఎంపీహెచ్ఈఓలు హాజరయ్యారు. ఇందులో భాగంగా నవీకరించిన హెల్త్ మేనేజ్మెంట్ సిస్టమ్ లో ఆయా ప్రభుత్వ ఆసుపత్రిలో అందిస్తున్న సేవలన్నిటినీ నమోదు చేయడం జరుగుతుందని ఎటువంటి తప్పులు నమోదు చేయకుండా వారు అందిస్తున్న సేవలను హెచ్ ఎం ఐ ఎస్ లో కచ్చితత్వంతో నమోదు చేయు విధంగా శిక్షణా తరగతులను నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రైవేట్ మరియు ప్రభుత్వ ఆసుపత్రి పరిధిలో అందిస్తున్న ఆరోగ్య సేవలు మాతా శిశు సంరక్షణ, జాతీయ ఆరోగ్య కార్యక్రమాల వివరాలు, మాతా శిశు మరణాలు, క్వాలిటీ కంట్రోల్ వంటి సేవల వివరాలను హెచ్ఎంఐఎస్ లో నమోదు చేయడము జరుగుతుంది. ఇందులో మెడికల్ అధికారులు మరియు ఎమ్పిహెచ్ఈఓ లు పాల్గొన్నారు. రానున్న రోజుల్లో పి హెచ్ సి, యూ పి హెచ్ సి లలో పనిచేస్తున్న ఏఎన్ఎంలకు మరియు ఎం ఎల్ హెచ్ పి లకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని గణాంక అధికారి తెలిపారు.

## బెలుగుప్పలో మండల సర్వసభ్య సమావేశం

**- సమావేశానికి, సమయానికి రాని అధికారులపై చర్యలు**

**- అధికారుల తీరు మార్చుకోండి - ఎంపీపీ పెద్దన్న, ప్రజా ప్రతినిధులు**




బెలుగుప్ప, మేజర్ న్యూస్ : అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయాలని, సమయానికి, సమావేశానికి రాని అధికారులు పైన, సమావేశానికి వచ్చి సమావేశం అయ్యేంతవరకు అధికారి ఎవరైతే ఉండటం లేదో వారిపైన చర్యలు తీసుకొనేందుకు కలెక్టర్ కి దృష్టికి తీసుకుపోతామని ఎంపీపీ పెద్దన్న ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయం నందు శుక్రవారం వివిధ సమస్యలపై సాధారణ సర్వసభ్య సమావేశం ఎంపీపీపెద్దన్న అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు ఏవో పృథ్వీ సాగర్ మాట్లాడుతూ మండలంలో ఈదురు గాలులకు వర్షాలకు మొక్కజొన్న పంట 375 హెక్టర్లు, అలాగే 20 హెక్టర్ లో అరటి ఎనిమిది హెక్టార్లలో మామిడి 1.2 హెక్టార్లలో వరి నష్టం వాటిల్లిందని ఈ నివేదికలను పై అధికారులకు పంపించామన్నారు. అలాగే రబీ కాలానికి బెలుగుప్ప మండలం కరువు మండలం గా ప్రకటించారని ఇన్పుట్ సబ్సిడీ రైతులకు సంబంధించిన నివేదిక తయారు చేస్తున్నామన్నారు. అలాగే డాక్టర్ కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ అనంతపురం జిల్లాలో ఐదు ప్రభుత్వ వైద్యశాలలో నిర్మాణంలో ఉండగా ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ చొరవతో బెలుగుప్ప ప్రభుత్వ వైద్యశాలను ఒకటే ఈ నెల 9వ తేదీన మంత్రి చేతులమీదుగా ఓపెనింగ్ చేయడం జరిగిందని, అలాగే జిల్లాలో ఆరు ఎకరాలు విస్తీర్ణత కలిగిన వైద్యశాల బెలుగుప్పలో మాత్రం ఉందని తెలిపారు. ఎంఈఓ మల్లారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అభివృద్ధి కొరకు యాక్షన్ ప్లాన్ ను ఆర్థిక మంత్రి స్వయంగా అడగడం మంత్రి చేస్తున్న అభివృద్ధికి ఒక నిదర్శనం అన్నారు. హౌసింగ్ అధికారం మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 1157 నూతనగా ఇల్లు మంజూరయ్యారు ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఆదివాసులకు ప్రభుత్వం వివిధ దశల్లో 50 నుంచి లక్ష వరకు సహాయం అందిస్తారని తెలిపారు. ఆర్డబ్ల్యూసి జేఈ మాట్లాడుతూ ఆర్థిక మంత్రి చొరవతో 20 లక్షలతో ప్రభుత్వ పాఠశాల ముందర ఉన్న మురుగు కాలువ నిర్మాణం చేపట్టామని, గ్రామాలలో నీటి సమస్య రాకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. రెవిన్యూ అధికారి డిటి సురేఖ మాట్లాడుతూ ఈ నెల 30వ తేదీ లోపల స్టోర్ డీలర్లతో బియ్యం కార్డు లో ఉన్న కుటుంబ సభ్యులతో సహా అందరూ ఈ కెవైసీ చేయించుకోవాలని లేనిచో వీరికి రేషన్ రాదన్నారు. అనంతరం ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ గతంలో డిప్యూటీ తహసిల్దార్ గా పనిచేసిన వ్యక్తి 2023 సంవత్సరంలో సీర్పి గ్రామానికి చెందిన యశ్వంత్ కు వీఆర్వి ఉద్యోగం ఇప్పిస్తానని 3 లక్ష రూపాయలు తీసుకొని అతనికి ఉద్యోగం ఇవ్వకుండా మోసం చేశాడని అతనిపై రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజా ప్రతినిధులు తెలిపారు, మండలంలో బాగా పనిచేసిన అధికారులకు సర్వసభ్య సమావేశంలో సన్మానం చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పెద్దన్న వైస్ ఎంపీపీ రేకమ్మ, డిప్యూటీ తహసిల్దార్ సురేఖ, ఎంపీడీవో లక్ష్మి నారాయణ, ఎంఈఓ మల్లారెడ్డి, హరికృష్ణ, ఏఓ పృథ్వీ సాగర్, డాక్టర్ కార్తీక్ రెడ్డి, ఆర్డబ్ల్యూ జె ఈ హర్షవర్ధన్ రెడ్డి, హౌసింగ్ ఏఈ గోపీచంద్ నాయక్, ఏపీ ఓ మురళీకృష్ణ, పంచాయతీ సెక్రెటరీలు, విద్యుత్ శాఖ అధికారి గంగాధర్ గుప్త, ప్రజాప్రతినిధుల టిడిపి, జిల్లా కార్యదర్శి మల్లికార్జున, ఉపాధ్యక్షులు పెద్ద తిప్పయ్య, మరియు ఎంపీటీసీలు సర్పంచులు గ్రామ సచివాలయ సిబ్బంది వీఆర్వోలు, తదితరులు పాల్గొన్నారు.

## డ్రోన్ ద్వారా పసిగట్టి 09 మంది పేకాటరాయుళ్లను అరెస్టు

**సీఐ సత్తిబాబు ఆధ్వర్యంలో పేకాట స్థావరంపై దాడులు..**
**రూ 57,500 నగదు, కారు, 2 బైకులు సీజ్**



పుట్లూరు, మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా ఎస్పీ పి. జగదీష్ ఆదేశాలతో పుట్లూరు పోలీసు స్టేషన్ పరిధిలో డ్రోన్లు ఎగురవేశారు. పుట్లూరు మండలం అరకటి వేముల శివారు ప్రాంతంలో పేకాట ఆడుతున్నట్లు డ్రోన్ల ద్వారా పసిగట్టి సి.ఐ సత్తిబాబు ఆధ్వర్యంలో దాడులు నిర్వహించి 09 మంది పేకాటరాయుళ్లను అరెస్టు చేసి వారి వద్ద నుండి రూ 57,500/- నగదు, కారు, 2 బైకులు సీజ్ చేశారు. దీంతో అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్ పుట్లూరు పోలీసులను అభినందించడం జరిగింది.

## అన్ని దానాల్లో కంటే... అన్నదానం గొప్పది



గుత్తి, మేజర్ న్యూస్ : అన్ని దానాల్లో కన్న అన్నదానం ఎంతో గొప్పదని సిఐ వెంకటేశ్వర్లు, టిడిపి పట్టణ అధ్యక్షుడు యంకే చౌదరి ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు చికెన్ శీనా ప్రతాప్ పేర్కొన్నారు. గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాతృమూర్తి శారదమ్మ, గుమ్మనూరు నారాయణ స్వామి సతీమణి త్రివేణి జ్ఞాపకార్థం గుత్తి ఆర్ యస్ కు చెందిన రాజా శుక్రవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆదేశాల మేరకు అయన తనయుడు గుత్తి, పామిడి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ సూచనలతో టిడిపి నాయకులు పాల్గొని గర్భవతులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భవతులకు అన్నదానం చేయడం గొప్ప దానం అని వారిని అభినందించారు. గర్భిణీలకు అన్నదానం చేయడంతో తల్లి బిడ్డకు పౌష్టికాహారం అందించడమన్నారు. ఇలా ప్రతి శుక్రవారం గర్భవతులకు ఉచితంగా అన్నదానం చేసేందుకు దాతలు ముందుకు రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అనంతరం అన్నదానం చేసిన రాజా కు శాలువలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మెంబర్ రమేష్, నాయకులు కొనంకి కృష్ణ, రామకృష్ణ, బాషాతో పాటు నాయకులు, కార్యకర్తలు, డాక్టర్ లు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.



## భారత ఆత్మపై దాడిని ఉపేక్షించం...

▸▸ మొదటి పేజీ తరువాయి

పండగ నిలుస్తుంది అన్నారు. కార్యక్రమంలో నగర అధ్యక్షులు పొదిలి బాబురావు, కార్యక్రమాల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భవాని రవికుమార్, రాయలసీమ కోఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత, జిల్లా ఉపాధ్యక్షులు జయరాం రెడ్డి, జిల్లా కార్యదర్శులు సంజీవ రాయుడు, కిరణ్ కుమార్, జిల్లా సహాయ కార్యదర్శులు జయమ్మ, అవుకు విజయకుమార్, నగర ఉపాధ్యక్షుడు జక్కిరెడ్డి ఆదినారాయణ, నగర ప్రధాన కార్యదర్శులు మేదర వెంకటేష్, హిమామ్ హుస్సేన్, శ్రీ పెండ్యాల చక్రపాణి, చోటు, నగర కార్యదర్శులు విశ్వనాథ్, లాల్ స్వామి, కుమ్మర మురళి, సంపత్, వల్లంశెట్టి వెంకటరమణ, నగర సహాయ కార్యదర్శి నెట్టికంటి హరీష్, కార్యక్రమాల కమిటీ సభ్యులు సంతోష్, మధు, చిన్న వీరమహిళలు అనసూయ, దాసరి సరిత, మంజుల, శరణ్య నాయకులు చిరు, మధుసూదన్, వెంకట సాయి, హరికృష్ణ, హిద్దూ, రమణ, ప్రసాద్, హరి, వంశీ, చిన్న తదితరులు పాల్గొన్నారు.

## విడపనకల్ పిహెచ్సిలో ప్రపంచ మలేరియా దినోత్సవ కార్యక్రమం



విడపనకల్, మేజర్ న్యూస్ : మండల కేంద్రం పిహెచ్ సి నందు శుక్రవారం వైద్యాధికారి ఎం పుష్ప, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ప్రమీలదేవి ఆధ్వర్యంలో ప్రపంచ మలేరియా దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మలేరియా అంతం మన పంతం నినాదంతో ప్రతిజ్ఞ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణంలో నందు చలివేంద్రం ఏర్పాటు చేశారు. అనంతరం వైద్యులు మాట్లాడుతూ ఎండ తీవ్రత వడగాలుల అధికంగా ఉన్నాయని ఉదయం 11గంటల నుంచి సాయంకాలం 4 గంటల మధ్యకాలంలో బయట ఎక్కడ శారీరక శ్రమతో కూడిన పనిని చేయరాదని, అవసరం ఉంటేనే బయటికి వెళ్ళాలని టోపీ, రుమాలు, గొడుగు వాడడం ఎంతో అవసరమని ఎండలో నుంచి వచ్చిన వెంటనే నీరు, నిమ్మరసం, కొబ్బరినీరు తప్పనిసరిగా తీసుకోవాలని ప్రజలకు తెలియపరిచారు. ఎండాకాలంను దృష్టిలో ఉంచుకుని చికిత్సలు కోసం వచ్చినవారి కొరకు దాహార్తిని తీర్చడానికి చలివేంద్రం ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ చిన్న కంబయ్య, మునెమ్మ, ఫార్మసీ సిబ్బంది సరళ, ల్యాబ్ టెక్నీషియన్ నూర్ బాషా, స్టాఫ్ నర్స్ నీలోఫర్, ఎఫ్ఎన్ఓ హేమ, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి అడ్డుపడితే తాటతీస్తా

## ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



**పామిడి, మేజర్ న్యూస్:** మండల అభివృద్ధికి ఎవరైనా అడ్డుపడితే తాటతీస్తానని గుం తకల్లు శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం పేర్కొన్నారు. పట్టణంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణంలో శుక్రవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ(ప్రజా దర్బార్)కు ఎమ్మెల్యేతో పాటు టీడీపీ మండల ఇంఛార్జి గుమ్మనూరు ఈశ్వర్, డాక్టర్ సెల్ జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ పత్తిహిమబిందు హాజ రయ్యారు. ముందుగా జమ్ముకాశ్మీర్ పర్యాటకులపై పెహల్గామ్లో జరిగిన ఉగ్ర దాడిలో మరణించిన మృతులకు సంతాపం తెలియజేశారు. అనంతరం ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వ ఉద్యోగుల విధులకు ఆటంకం కల్గిస్తూ, ప్రజలను ఇబ్బందులకు గురిచేసే అసాం ఘిక శక్తులకు తోకలు కట్ చేస్తానన్నారు. అలాంటి వారు ఎంతటివారైనా సహించే దిలేదన్నారు. వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులకు సూచిం చారు. జిల్లా ఎస్పీ, ఐజీ, డీజీపీలతో మాట్లాడుతానని భయపడవద్దని పోలీసులకు హామీ ఇచ్చారు. సర్వతోముఖాభివృద్ధికి తోడ్పాటునందిస్తానని, ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదుల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజలకు మౌలిక వస తులు కల్పనకు ప్రాధాన్యత కల్పిస్తామన్నారు. ప్రజలను సమస్యలు అడిగి మరి తెలుసుకున్నారు. ప్రజల నుంచి సీసీ రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్ సమస్యలు, తాగునీటి సమస్యలు, పింఛన్లు మంజూరు, అంగన్వాడీ కేంద్రం మంజూరు, కమ్యూనిటీ హాలు మంజూరు తదితర సమస్యలుపై వినతులు అందజేశారు. అనంతరం పలుస్వయం సహాయక సంఘాలకు మంజూరైన రుణాలకు సంబంధించి చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణాజలాలతో బీటీపీకి పూర్వ వైభవం తెస్తాం

▸▸ మొదటి పేజీ తరువాయి

పూర్తి చేసి కృష్ణజలాలను తీసుకొస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వంపై పెట్టుకున్న నమ్మకాన్ని ఆచరణలో నిజం చేస్తామని భరోసా ఇచ్చారు. అనంతరం గుమ్మగట్ట మండలం కలుగోడు గ్రామంలో ఉపాధి హామీ కింద నిర్మించిన గోకులం (పశువుల షెడ్డు) ను ఆయన ప్రారంభించారు. తదనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎప్పుడు ఎన్నికలు వచ్చినా కాలవ శ్రీనివాసులకు ఓటు వేసే బాధ్యత ప్రజలు తీసుకుంటే, ఈ ప్రాంత అభివృద్ధి బాధ్యత తాను తీసుకుంటానని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ గిరిమల్లప్ప, మండల ఇంచార్జి కాలవ సన్నన్న , కేపీ దొడ్డి నాగరాజు, వ్యవసాయాధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణాంతక వ్యాధి మలేరియాను నిర్మూలిద్దాం

## వైద్య అధికారి డాక్టర్ కుమారి సాహితి...




**కూడేరు మేజర్ న్యూస్:** స్థానిక మండల కేంద్రంలోని కూడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ప్రాణాంతక వ్యాధి మలేరియాను నిర్మూలి ద్దాము అని వైద్య అధికారి సాహితి తెలియజేశారు, శు క్రవారం మండల కేంద్రంలో ప్రపంచ మలేరియా దినోత్సవం పై ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. వారు మాట్లాడుతూ.. దోమ కాటు వలన మలేరియా డెంగ్యూ వంటి ప్రాణాంతక జబ్బులు వస్తాయి దోమలను ఎదుర్కోవాలంటే సరైన మందు అవగాహన కలిగి ఉండటమే మన ఇంటిలోని తొట్టిలో పురుగులు మాదిరి కనిపించేవి దోమల లార్వా ఏడు రోజుల్లో అవి దోమ గ మారి పోతాయి వారానికి ఒకసారి నీటిని పారపోసి ఒక గంట ఆరబెట్టుకోండి ఆరబెట్టుకుంటేనే దోమలు చనిపోతాయి, లేదంటే అవి అలాగే ఉండిపోతాయని ప్రతి శుక్రవారం డ్రైడే పాటిస్తే దోమల లార్వా చని పోయి దోమలవృద్ధి అరికట్టవచ్చు అనిసిబ్బందికిసూచించారు,ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది సూపర్వైజర్ ఏ రవీంద్ర, ఎం యశోద, హెల్త్ సూపర్వైజర్ సంఘ, ల్యాబ్ టెక్నీషియన్ వేణుగోపాల్, ఫార్మాసిస్ట్ ఏ శివప్రసాద్, హెల్త్ అసిస్టెంట్ మరియు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు





**గుత్తి, మేజర్ న్యూస్ :** మండలంలోని కొత్తపేట గ్రామ సమీపంలో 63వ జాతీయ రహదారిపై శుక్రవారం అటో, ట్రాక్టర్ ఢీకొన్న సంఘటనలో ముగ్గురికి తీవ్రంగా గాయపడ్డారు. తాడిపత్రి వైపు నుండి గుత్తి కి వస్తున్న అటో అదే సమయంలో సిమెంట్ ఇటుకలు లోడు చేసుకొని రోడ్డుపైకి వస్తున్న ట్రాక్టర్ అటో ఢీ కొనడంతో అటోలో ప్రయాణిస్తున్న యాడికి మండలం చందన గ్రామానికి చెందిన నారాయణమ్మ, ప్రసాద్, గుత్తి బేస్త వీదికి చెందిన వేంకటలక్ష్మీ గాయపడ్డారు. గాయపడిన వారిని గుత్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటన పై గుత్తి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# అంటకాగిన ఉపాధి అధికారులు.. ఇక్కడే తిష్ట వేశారు




**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండలంలో గత ఐదేళ్లు అధికార వైకాపాతో అంట కాగిన ఉపాధి అధికారితో పాటు సిబ్బంది ఇక్కడి నుంచి మరోచోటికి బదిలీ చేసినా అక్కడికి వెళ్లకుండా ఇక్కడే తిష్ట వేశారన్న విమర్శలు పలువురు వ్యక్తం చేస్తున్నారు. ఉపాధి పనుల్లో అనేక అవకతవకలకు పాల్పడి అవినీతి ఆరోపణలను ఎదుర్కొంటున్న వీరిని ఇక్కడే కొనసాగించేందుకు కొందరు అధికారులు ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఇటీవల డ్వామా పరిధిలో ఒకే చోట మూడేళ్లు, ఒకే క్లస్టర్లో ఐదేళ్లు పనిచేసిన వారిని అధికారులు బదిలీ చేశారు. ఇందులో భాగంగా మండలం నుంచి ఏపీఓతో పాటు ఒక కంప్యూటర్ ఆపరేటర్, మరో ముగ్గురు టెక్నికల్ అసిస్టెంట్లు పలుచోట్లకు బదిలీ కాగా, కంప్యూటర్ ఆపరేటర్, ఇద్దరు టెక్నికల్ అసిస్టెంట్లు మాత్రమే బదిలీ అయిన స్థానాలకు వెళ్లారు. అయితే ఉపాధి అధికారి మరో టెక్నికల్ అసిస్టెంట్ ఇక్కడి నుంచి వెళ్లేందుకు ససేమిరా అంటున్నారన్న ఆరోపణము లు వ్యక్తం అవుతున్నాయి. వైకాపా ప్రభుత్వం అధికారం కోల్పోయి పది నెలలు దాటిపోయిందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా అంటకాగిన ఉపాధి అధికారి, సిబ్బంది ఇక్కడ కొనసాగడం ఏమిటని కూటమి తమ్ముళ్లు రుస రుసలాడుతున్నారు. సాధ్యమైనంత త్వరలో వారిని వారి స్థానాలకు సాగనంపాలని పలువురు కోరుతున్నారు. **వివరణ :** బదిలీ విషయమై ఉపాధి ఏపీవో విమలను వివరణ కోరగా ఇక్కడికి మరో అధికారి ఎప్పుడొచ్చినా తన బదిలీ ప్రాంతానికి వెళ్లేందుకు తాను సిద్ధంగా ఉన్నానని అన్నారు.

# ఆమిద్యాలలో ఉగ్రదాడికి నిరసనగా ర్యాలీ



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పహాల్గామ ఉగ్ర దాడిని ఖండిస్తూ మృతులకు సంతా పంగా మండల పరిధిలోని ఆమిద్యాల గ్రామంలో శు క్రవారం సాయంత్రం కొవ్వొ త్తులతో ర్యాలీ నిర్వహించారు. ముందుగా గ్రామంలోనే ఉట్లమాను సమీపంలో ఉగ్రదాడిలో మరణించిన వారికి శ్రద్ధాంజలి ఘటిస్తూ మౌనం పాటించారు. గ్రామ యువత, పెద్దలు ఉగ్రవాదులను శిక్షించాలని, భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేసుకుంటూ గాంధీ విగ్రహం వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఉగ్రదాడిని ఖండిస్తూ పలువురు గ్రామ పెద్దలు మాట్లాడుతూ ప్రశాంతంగా ఉన్న కాశ్మీర్లో టూరిస్టులపై ఉగ్ర వాదులు విచక్షణారహితంగా దాడి చేసి కాల్పులు జరపడం అమానుషం అన్నారు. మృతి చెందిన పర్యాటకులకు సంతాపం తెలిపారుదాడి చేసిన ముష్కర్లపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, విద్యార్థులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# వరి కొనుగోలు కేంద్రం ఏర్పాటు ద్వారా రైతులకు ఊరట

## ప్రారంభించిన ఎమ్మెల్యే కాలువ



**కనేకల్, మేజర్ న్యూస్ :** కనేకల్ మండల కేంద్రంలోని కోఆపరేటివ్ సొసైటీ ఆంధ్ర బ్యాంక్ నందు శుక్రవారం ప్రభు త్వ విప్పు రాయదుర్గం శాసనసభ్యులు కాలువ శ్రీనివాసులు చేతుల మీదుగా వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశం నందు రాయదుర్గం శాసనసభ్యులు కాలువ శ్రీనివాసులు మాట్లాడుతూ కనేకల్ మండలంలోని రైతులు గతంలో వరి ధాన్యాన్ని అమ్ముకోవాలంటే నానా తంటాలు పడేవారు వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన రాజకీయ లబ్ధి కోసమే వాటిని ఉపయోగించేవారు గోతాలు ఇవ్వడంలోనూ రాజకీయాలు లారీలు లోడ్ చేయడంలను రాజకీయాలు డబ్బులు వచ్చే వరకు రాజకీయాలు ఇలా రైతులు చాలా ఇబ్బందిబద్దారన్నారు. రైతులకు అండగా ఉండాలని ఉద్దేశంతోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతు పండించిన పంటను ప్రభుత్వమే కొనుగోలు చేసే విధంగా ఓరి ధర బయట మార్కెట్లో 1800 ఉండగా ప్రభుత్వమే 2320 రూపాయలు కొనుగోలు చేస్తూ రైతుకు చేదోడుగా నిలిచిందన్నారు. రైతులు వ్యవసాయంలో అవస్థలు పడితే చేయూత అందించే విధంగా ప్రభుత్వాలు ఉండాలన్నారు. వరి మద్దతు ధర బయట 1800 మార్కెట్ లో ఉంటే 2320 రూపాయలు ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది అన్నారు. రైతు పండించిన వరి వర్షాలకు కోత కోసి స్టాకు పెట్టాలంటే ఇబ్బందులు ఉండేవి వాటిని గమనించి బయట మార్కెట్లో దళారుచేత రైతులు మోసపోకుండా ఈ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింద న్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు, జయ రమేష్ రెడ్డి, డిఎం సివిల్ సర్వే ప్రసాద్ రెడ్డి, జనరల్ మేనేజర్ సివిల్ డిపార్ట్మెంట్ జిల్లా ఉమామహేశ్వరి, జీడిఎ ఆర్డిఓ వసంత బాబు, ఇన్చార్జి తహసిల్దార్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి నాయకుల ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వారోత్సవాలు



**తాడిపత్రి మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లాలో బిజెపి నాయకుల ఆధ్వర్యంలో అలెగ్జాండర్ గ్రాండు హెూటల్ నందు శు క్రవారం నిర్వహించిన అంబేద్కర్ జయంతి వారోత్సవాలు బిజెపి నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్సీ అయిన పీవీ మాధవన్ హాజరయ్యారు.అంబేద్కర్ బాల్యం నుంచి ఆయన జీవిత చరిత్రను ఆయన ను కాంగ్రెస్ పార్టీ ఈ రకంగా గౌరవించిందో అంబేద్కర్ కి ఏ పార్టీ భారతరత్న అవార్డు ఇచ్చిందో అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలోని అంశాలను పరిగణలోకి తీసుకొని వాటిని కొనసాగిస్తూ ఆయన అడుగుజాడల్లో నడవాలని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సభా ధ్యక్షులు జిల్లా అధ్యక్షులు కొనగల రాజేష్,మరియు మాజీ జిల్లా అధ్యక్షులు సంరెడ్డి శ్రీనివాసులు కర్నూలు జిల్లా ఇన్చార్జ్ జంగం రెడ్డి అంకాల్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి,సింగరి లక్ష్మీనారాయణ రాధాకృష్ణ రాంబాబు ఆంజనేయులు రంగనా యకులు నారాయణస్వామి మరియు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రూరల్ పోలీసులు వాహనాల తనిఖీ



**తాడిపత్రి మేజర్ న్యూస్:** తాడిపత్రి రూరల్ పరిధిలోని కడప రోడ్డు నందు రూరల్ పోలీసులు శుక్రవారం వాహనాల తనిఖీ చేపట్టారు. తనిఖీలో భాగంగా వాహనదారులకు డ్రైవింగ్ లైసెన్స్, హెల్మెట్, ఇన్సూరెన్స్, వాహన పత్రాలు తప్పనిసరిగా ఉండాలని సీఐ శివగంగాధర్ రెడ్డి సూచించారు. ఆటో డ్రైవర్లు ఆటోలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోకూడదని తెలిపారు.అలాగే వాహనదారులు నిబంధనలు పాటించాలని నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని సీఐ హెచ్చరించారు.వాహనదారులు సరైన ధ్రువీకరణ పత్రాలు ఉండేలా చూసుకోవాలని, ద్విచక్ర వాహనాలపై త్రిబుల్ రైడింగ్ చేయవద్దని, మైనర్లకు తల్లి తండ్రులు వాహనాలు ఇవ్వద్దని, పరిమితికి మించిన వేగంతో వెళ్లవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

### సమస్యలు లేకుండా జాతర జరగాలి - సీఐ శివగంగాధర్ రెడ్డి

ఇటువంటి సమస్యలు లేకుండా ప్రశాంత వాతావరణంలో జాతర జరుపుకోవాలి అంటూ తాడిపత్రి మండలంలోని ఊరు చింతల గ్రామంలో రూరల్ సీఐ శివగంగాధర్ రెడ్డి, ఎస్సై ధరణి బాబు తన సిబ్బందితో కలిసి శుక్రవారం పర్యటించారు. గ్రామంలో ఈనెల 28, 29 తేదీలలో జరుగునున్న గంగమ్మ జాతర ఏర్పాట్లు ను క్షేత్రస్థాయిలోకి వెళ్లి పరిశీలించారు. గంగమ్మ జాతర గురించి గ్రామ పెద్దలతో కలసి పలు సూచనలు ఇచ్చినట్లు ఆయన తెలిపారు.

# అంతా మంచోళ్లేనా..
# మేత రాయుళ్లు ఎవరు !?

▸▸ మొదటి పేజీ తరువాయి

## అదే అదే ఆ మేత రాయుళ్లు ఎవరు?

అదేదో సామెత చెప్పినట్లుగా అక్కడున్నోళ్లంతా.. కో.. బా.. నోలే కానీ కోడి, కోడిగుడ్డు, కోడిబొచ్చు కూడా మాయమైనట్లుగా తయారవుతోంది అనంతపురం అర్బన్ నియోజకవర్గం లోని అనంత నగరపాలక ప్లానింగ్ పరిస్థితి. మరి ఇంత మంది మంచోళ్ళు ఉన్న ప్లానింగ్ విభాగంలో మాత్రం " దోపిడీ దందా " హద్దు అదుపు లేకుండా సాగుతోంది.. ప్రతి నెల ప్రభుత్వ ఖజానాకి రూ, కోట్లలోనే గండి కొట్టిస్తూ, అనధికారిక భవంతుల యాజమానులకు ఏదో న్యాయం చేస్తున్నట్లుగా రూ, లక్షల్లోనే దొబ్బి తింటున్నారంట పలువురు. అనంతనగరంలో ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న కొన్ని భవంతులను ఒకసారి పరిశీలిస్తే... అనంతపురం బస్టాండ్ సమీపంలోని ట్రిబుల్ ఎస్ బార్ అండ్ రెస్టారెంట్ ఎదురుగా భారీ అనధికారిక సెల్లార్ నిర్మాణం సాగుతోంది. ఈ నిర్మాణం నుండి ప్రభుత్వానికి అక్షరాల రూ. 80 లక్షల మేరకు పన్ను రూపేణా రావాల్సి ఉందట. కొందరికి రూ,.లక్షల్లో ముడుపులు అందజేసి ఇలా యదేచ్ఛగా అక్రమ నిర్మాణం సాగిస్తున్నారని తెలిసింది. అదేవిధంగా గుత్తి రోడ్డు దుర్గా కార్ల షోరూం పక్కనే.. దాదాపు రూ.100 కోట్ల బిల్డింగ్ ప్రాజెక్ట్ పనులు చకచక సాగుతున్నాయి. ఇందులో అనంతపురం అర్బన్ కు చెందిన ఓ ముఖ్య రాజకీయ నేత భాగస్వామి అని సమాచారం. ప్రభుత్వానికి భారీ మొత్తంలో చెల్లించాల్సిన పన్నును ఎగ్గొట్టి, అక్కడక్కడ మామూళ్లతో దిగ్గొట్టి, అడ్డదిడ్డంగా అనుమతులు పొందారని తెలిసింది. అదేవిధంగా మరొకటి అనంత నగర రాంనగర్‌లోని టిడిపి జిల్లా కార్యాలయం వెనక సందులో, ట్యాగ్ పాఠశాల, నెట్ కాన్ బిల్డింగ్ ఎదురు సందులో ప్రభుత్వానికి చెల్లించాల్సిన 14% పన్ను ఎగ్గొట్టి, పలువురికి ముడుపుల అందించి అక్రమంగానే నిర్మాణ పనులు కొనసాగిస్తున్నారని తెలిసింది. ఈ భవన నిర్మాణం చేపట్టే స్థలంలో ప్రభుత్వ స్థలం కూడా కలిసి ఉందని వినికిడి. ఆ స్థలానికి సంబంధించిన డాక్యుమెంట్స్ ఈసీ పరిశీలిస్తే మరింత సమాచారం వస్తుందని స్థానికుల విశ్వసనీయ సమాచారం.



ఆనంతపురం ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని ట్రిబుల్ ఎస్ బార్ అండ్ రెస్టారెంట్ ఎదురుగా భారీ అనధికారిక సెల్లార్ నిర్మాణం. ప్రభుత్వానికి అనుమతి నిమిత్తం ఈ భవంతి నుండి రూ, 80 లక్షల మేరకు పన్ను రూపేనా రావాల్సి ఉందనీ, ఇందులో పలువురికి రూ.లక్షల్లోనే ముడుపులు అందించారని సమాచారం.



కమలనగర్.. జొన్న ఐరన్ మార్ట్ పక్కన, భారీ అనధికారిక సెల్లార్ నిర్మాణ పనులు జోరుగా...



ప్రమాద భవనం .. బస్టాండ్ దగ్గరే సెంట్రల్ పార్క్ స్థలం ముందువైపు. అనుమతులు ఒకసారి పరిశీలిస్తే దిమ్మ తిరగాల్సిందే.. ఈ భవంతి సెల్లార్ నిర్మాణ సమయంలోనే తవ్వుతున్న సమయంలో కింద నుండి నీరు ఉబికి వచ్చి ఓ రెండు నెలల పాటు ఆపేశారు.. ఎప్పటికైనా ప్రమాదమే కూలే అవకాశం కూడా ఉంది. ఇదే విషయాన్ని భూసార పరీక్షా కేంద్రం వారు ధృవీకరిస్తున్నారు. దీని వెనుక ఏకంగా సెంట్రల్ పార్క్ గిఫ్ట్ డిడ్ స్థలాన్ని ఆక్రమించిన మరో బహుళ భవంతి నీ నిర్మించారనీ సమాచారం. ఆన్లైన్ కాదు మాన్యువల్ అప్రూవల్ ఫైల్ ను మాయం చేసినట్లు తెలిసింది.



అదే కమలానగరే.. లస్సి పాయింట్ ఎదురుగా ఓ డాక్టర్ పాత భవనాన్ని కొత్త కొత్తగా మార్చేస్తూ రోడ్డులోకి, ఫుల్ డివియేషన్ తో.. పలువురికి ముడుపులు.

### ఈ భవంతి ఓ ప్రత్యేకం టచ్ చేస్తే దిమ్మతిరుగుడ్డి!

అనంత నగరం నడిబొడ్డున అది కూడా సప్తగిరి సర్కిల్, నగర ప్రథమ పౌరుడు మేయర్ వ్యాపార సముదాయం పక్కనే, ఆ పక్కనే మున్సిపల్ కార్యాలయం కూడా ఉంది. లలిత జ్యువెలర్స్ పక్కన ముందువైపు కాలువ స్థలాన్ని ఆక్రమించి పట్టపగలే నగర కేంద్రంలోని ప్రధాన రోడ్డును కూడా ఆక్రమించి ఫుల్ డివియేషన్, నో సెట్ బాక్స్ , అది కూడా అనధికారిక సెల్లార్ తో , 14%కూడా పన్ను ఎగ్గొట్టి నిర్మాణం చేపడుతున్నారని సమాచారం. ఇందులో పలువురు ముఖ్య ప్రజాప్రతినిదులకు అధికారులకు రూ. లక్షల్లోనే ముడుపులు అందజేశారని తెలిసింది. కమలా నగర్‌లో.. జొన్న ఐరన్ మార్ట్ పక్కనే భారీ అనధికారిక సెల్లార్ నిర్మాణం పనులు జోరుగా సాగుతున్నాయి. అదేవిధంగా అదే కమలానగర్ అదే రోడ్లో లస్సీ పాయింట్ ఎదురుగా ఓ డాక్టర్ చిన్నపాటి పాత భవనాన్ని కొత్త కొత్తగా పెద్దపెద్దగా భవన రూపు రేఖలు మార్చేసి రోడ్డు లోకి ఫుల్ డివియేషన్‌తో నిర్మాణ పనులు సాగిస్తు న్నారు. అదేవిధంగా బస్టాండ్ సమీపంలోని సెంట్రల్ పార్క్ ప్రధాన రోడ్డులో ఓ భారీ భవన నిర్మాణం సాగుతుంది. ఈ భవన నిర్మాణం ఆదిలో తొవ్విన సమయంలో నీరు ఉబికి వచ్చింది. ఏ విధంగా తీసుకున్న ఈ నిర్మాణం ప్రమాదకరమే. ఈ నిర్మాణ అనుమతుల్లోను చాలా అవకతవకలు జరిగాయని సమాచారం. ఇలా చెప్పుకుంటూ పోతే అనంత నగరపాలకలోనీ మరి ముఖ్యంగా ప్లానింగ్ విభాగంలో తారస్థాయిలో అవినీతి జరుగుతున్నది. అది కూడా మొదట అనధికారిక కట్టడాలను ప్రోత్సహిస్తూ, నిర్మాణం పూర్తయిన తర్వాత జిల్లా కోర్ట్ నుండి చార్జ్ షీట్ ల పేరుతో జరుగుతున్న దోపిడీ అనిర్వచనీయం. "మేజర్ న్యూస్ " ప్రచురించే మరో కథనంలో ఆ పై అనధికారిక భవంతుల నుండి ప్రభుత్వానికి ఎంత నష్టం చేకూరిం ది, ఏఏ అధికార పాలకులకు ఏ స్థాయిలో ముడుపులు అందాయన్న ది వివరించే ప్రయత్నం చేస్తాము.



అనంతనగరంలోని రాంనగర్ జిల్లా టిడిపి కార్యాలయం వెనక సందులో , ట్యాగ్ పాఠశాల, నెట్ కాన్ బిల్డింగ్ ఎదురు సందులో ... 14% టాక్స్ ఎగ్గొట్టి , అరకొరగా అధికారులకు ముడుపుల అందించి అడ్డదిడ్డ అనుమతులు పొందారని సమాచారం. ఈ భవన నిర్మాణం చేపట్టే స్థలంలో ప్రభుత్వ స్థలం కూడా కలిసి ఉందని సమాచారం. ఆ స్థలానికి సంబంధించిన డాక్యుమెంట్స్ ఈసీ పరిశీలిస్తే మరింత సమాచారం వస్తుందని స్థానికుల విశ్వసనీయ సమాచారం.



సప్తగిరి సర్కిల్ లలిత జ్యువెలర్స్ పక్కన ప్రధాన రోడ్డు స్థలాన్ని, కాలువ స్థలాన్ని ఆక్రమించి, అనధికారిక సెల్లార్తో చక చక నిర్మాణాలు, 14% పన్ను చెల్లింపులోను తిరకాసులు.



# మలేరియా అంతం మనతోనే సాధ్యం

## వైద్యాధికారులు డాక్టర్ తేజస్వి, డాక్టర్ సర్దార్ వలి

వజ్రకరూర్, మేజర్ న్యూస్ : మలేరియా పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, మహమ్మారి ఆడ అనాపిలాస్ దోమ కాటు ద్వారా వ్యాపిస్తుందని వైద్యాధికారులు డాక్టర్ తేజస్వి, డాక్టర్ సర్దార్ వలి గుర్తు చేశారు. శుక్రవారం వజ్రకరూర్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని వారు ఘనంగా నిర్వహించారు. చలి, జ్వరం, తలనొప్పి, ఒళ్ళు నొప్పులు, తీవ్రంగా వనకడం, కండరాల బలహీనత, చాతిలో నొప్పిగా ఉండటం, దగ్గు, చెమటలు పట్టడం, వాంతులు, విరోచనాలు, నీరసంగా ఉండటం, ఆయాసం లాంటివి మలేరియా లక్షణాలుగా తెలిపారు. చిన్నపిల్లలు, గర్భవతులు మలేరియా వ్యాధి పట్ల అవసరమైన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ దోమతెరలు వాడుట అలవర్చుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్లు నాగ శంకర్, సుశీలమ్మ, ఏఎన్ఎం లు భ్రమరాంబ, సుకన్య, తిరుమల, పద్మ, జయమ్మ, లక్ష్మీ, ల్యాబ్ టెక్నీషియన్ లలితమ్మ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.





# తలారి వీధిలో తాగునీటి అవస్థలు..
# వారం రోజులకొకసారి నీటి సరఫరా

### నీరు వదిలినా ఆఖరి కొలాయిలకు అందడం లేదు
### మోటార్లు వేసిన నీరు రావడం గగనమే, గాలి మాత్రమే వస్తోంది
### ఇంటి అవసరాలకు ట్యాంకరు రూ.200లు వెచ్చించి కొనుక్కునే దుస్థితి
### బిందెడు శుద్ధ జలాన్ని రూ.10లకు కొనాల్సిందే

ఉరవకొండ, మేజర్ న్యూస్ : అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని అన్న చందంగా తయారైంది పట్టణంలోని తలారి వీధిలో నివాసం ఉంటున్న ప్రజల దుస్థితి. పట్టణానికి తాగునీరు సరఫరా చేసేందుకు నింబగల్లులో 3 సమ్మర్ స్టోరేజీ ట్యాంకులతో పాటు పెన్నహొబిలం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ లో పుష్కలంగా నీరు ఉన్నా ప్రజలకు సక్రమంగా అందించడంలో ఆర్డబ్ల్యూఎస్ అధికారులు విఫలమవుతున్నారు. తలారి వీధిలో 6, 7వ వార్డులకు వారం రోజులకొకసారి తాగునీరు సరఫరా చేసినా ఆఖరు కోలాయిలకు తాగునీరు అందకపోవడంతో ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సరఫరా సమయంలో మోటార్లు వేసినా కొళాయిల వెంబడి నీరు రావడం గగనంగా మారిందని, కేవలం గాలి మాత్రమే వస్తోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో కాలనీవాసులు తాగునీటికి తీవ్రమైన ఇక్కట్లు భరించాల్సి వస్తోంది. తాగునీటి ఇబ్బందులకు కాలం చెల్లిన పైప్ లైన్లు ఒక కారణమైతే, మరో కారణం ఆర్డబ్ల్యూఎస్ సిబ్బంది ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ కనెక్షన్లు ఇవ్వడమే నని ప్రజలు విమర్శిస్తున్నారు. నెలల కాలంగా కోలాయిల వెంబడి నీరు సరఫరా సక్రమంగా కాకపోవడంతో కాలనీవాసులు సతమతమవుతు న్నారు. నెలలు తరబడి ప్రైవేట్ శుద్ధ జలాల నీటిని కొనుగోలు చేసి కాలనీవాసులు కాలం వెలగదిస్తున్నామని వాపోతున్నారు. ఇంటి అవసరాలకు సైతం ట్యాంకరు నీటిని రూ 200 వెచ్చించి కొనుగోలు చేయాల్సిన దయనీయ పరిస్థితి నెలపొందని కాలనీవాసులు ఆక్రోషం వ్యక్తం చేస్తున్నారు. మోటార్లు వేసిన కోళాయిలకు నీరందడం లేదని, ఆర్డబ్ల్యూఎస్ అధికారులకు ఎన్నోసార్లు ఫిర్యాదు చేసిన వారు పట్టించుకున్న పాపాన పోలేదని ప్రజలు వాపోతున్నారు. సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి తాగునీటి సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

## జిల్లాలో వాహనాల తనిఖీలు



పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్: శ్రీ సత్యసాయి జిల్లా వ్యాప్తంగా పోలీసులు వాహనాలు తనిఖీలు చేపట్టారు. శుక్రవారం జిల్లాలో ప్రజల భద్రత, రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ నియంత్రణ కోసం పోలీసులు విజిబుల్ పోలీసింగ్ నిర్వహించారు. ప్రతి రోజు సాయంత్రం జిల్లా అంతట విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా వాహనాల తనిఖీలు, ఫుట్ పెట్రోలింగ్ లు చేపట్టారు. రోడ్లపై ఆకతాయిలు మహిళల పట్ల ఎవరైనా యూటీజింగ్ , చేసేవారిపై ప్రత్యేక దృష్టిసారించారు .ప్రధానంగా రోడ్డు భద్రతా నిబంధనలపై అవగాహన చేశారు. హెల్మెట్ / సీట్ బెల్టు ధరించాలని, డ్రంకన్ డ్రైవింగ్ లకు దూరంగా ఉండాలని సూచించారు. అదేవిధంగా రోడ్డు సేఫ్టీ ఉల్లంఘనలపై చర్యలు తీసుకున్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా పోలీసులు జాగ్రత్తలు సూచనలు చేశారు. డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై పోలీసులు చర్యలు చేపట్టారు.

## ప్రపంచ మలేరియా దినోత్సవ ర్యాలీ

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:**



యల్లనూరు మండలం తిమ్మంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ మలేరియా దినోత్సవం ర్యాలీను శుక్రవారం మండల వైద్యాధికారిని కీర్తన ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు తప్పనిసరిగా తమ ఇళ్లతో పాటు పరిసరాలను ఉంచాలని సూచించారు.రాత్రి పూట ఇళ్లల్లో దోమ తెరలు వాడాలని సూచించారు. సాయంత్రం వేళ ఇళ్లల్లో వేపాకు పొగ వేసుకోవాలని, ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో సిహెచ్ఓ లక్ష్మీనారాయణ, పిహెచ్ఎన్ దీనాకుమారి, సూపర్వైజర్ రాము, విజయలక్ష్మి , స్టాఫ్ నర్సులు, ఫార్మసిస్ట్ బాబురావు , ఎల్ టి, ఎఫ్ ఎన్ ఓ , ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

## కావమ్మ మారయ్య తిరుణాలకు భూమిపూజ

**– మూడు రోజులు వైభవంగా అమ్మవారి తిరుణాల**



నంబులపూలకుంట, మేజర్ న్యూస్ : కావమ్మ, మారయ్య తిరణాలకు భూమి పూజ చేసినట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. కొత్త రోడ్డు సమీపంలో కల కావమ్మ మారయ్య తిరుణాల మహెూత్సవానికి కూటమి నాయకులు శ్రీరాములునాయుడు, నరసింహులు, చమన్ మౌలా, బిజెపి మండల అధ్యక్షుడు బాబ్జాన్, రమణ, చాంద్ బాషా తదితరులు పాల్గొని భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ మే 2 తేదీ గ్రామ దేవత పూజ, కావమ్మ చరిత్ర, 3న కళ్యాణం, ఊరేగింపు, సార పంచుట, 4న అభిషేకం, పూజా కార్యక్రమం, 5న తెల్లవారుజామున అగ్నిగుండ ప్రవేశం కలదు అని తెలిపారు. కావమ్మ మారయ్య తిరుణా లను జయప్రదం చేయాలని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

## అలరించిన పౌరాణిక నాటక ప్రదర్శన



పామిడి, మేజర్ న్యూస్:మండలంలోని గజరాంపల్లి గ్రామంలో గురువారం రాత్రి రాష్ట్ర ప్రభుత్వ తెలుగుభాష సాంస్కృతిక శాక ఆధ్వర్యంలో నిర్వహించిన సత్య హరిశ్చంద్ర పౌరాణిక నాటక ప్రదర్శన ఎంతగానో అలరించింది. ఈ సందర్భంగా స్వర రాగ నాటక కళా సమితి ఉచిత శిక్షణాలయం వ్యవస్థాపక అధ్యక్షులు ఎం దేవరాజు మాట్లాడుతూ... పౌరాణిక రంగస్థల నాటకాలు రోజురోజుకూ అంతరించిపోతున్న ఈ తరుణంలో పేద కళాకారుల సహాయార్థం రాష్ట్ర ప్రభుత్వం ఉచిత నాటక ప్రద ర్శనలు కల్పించడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో నరహరి, దేవరాజు, రమణమూర్తి, ఆంథోని, నారాయణరెడ్డి, హనుమంతరెడ్డి, సుధాకర్, చితంబరరెడ్డి, అరుణకుమారి, నాగవేణి, మస్తాన్ నాటక ప్రదర్శన గావించారు. గ్రామ పెద్దలు దేవరాజు, బెస్త సుబ్రహ్మణ్యంను ఘనంగా సత్కరించారు.

## ఎడిఏ రవికి ఘన సన్మానం



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: రాప్తాడు మండల కేంద్రములో గురువారం ఎమ్మెల్యే పరిటాల సునీత చేతులు మీదుగా రైతులకు రాయితీ వ్యవసాయ పరికరాలు పంపిణీ కార్యక్రమం విజయవంతంకు కృషి చేసిన అనంతపురం వ్యవసాయం డివిజన్ ఏడీ ఏ ఎం రవికి డివిజన్ పరిధిలో మండల వ్యవసాయ అధికారులు , సిబ్బంది శుక్రవారం జెడి ఏ కార్యాలయం లో పుష్పగుచ్ఛలు అందజేసి శాలవాలు కప్పి ఘనంగా సన్మాని%శీ%చారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారులు జె. శశికళ సోమశేఖర్ శ్రీవాణి,విజయ్ కుమార్, సుచరిత, సాయి లక్ష్మి, శ్యాంసుందర్ రెడ్డి ఏఈవోలు మురళి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి నియోజకవర్గంలో 10 వేల రూఫ్ టాప్ యూనిట్లు..

**– జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్**



పుట్టపర్తి. మేజర్ న్యూస్: పియం సూర్య ఘర్ పథకం ద్వారా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 10 వేల రూఫ్ టాప్ యూనిట్లు ఏర్పాటు చేయాలనే లక్ష్యంగా ప్రణాళికలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో నియోజకవర్గాల అభివృద్ధిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పియం సూర్య ఘర్ పథకంపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అధికారులు ఆదేశించారు. ఎస్సి,ఎస్టి లబ్దిదారులకు కేంద్ర ప్రభుత్వం 60వేల రూ.లు, రాష్ట్ర ప్రభుత్వం 55 వేల రూ.లను సబ్సిడీగా అందించి నూరు శాతం ఉచితంగా అందిస్తుందని తెలిపారు.వారి అవసరాలకు వినియోగించు కోగా మిగిలిన విద్యుత్ ను గ్రిడ్ కు అందిస్తే యూనిట్ కు 2. 90 రూపాయలు వంతున చెల్లించడం జరుగుతుందని పేర్కొన్నారు.ప్రస్తుతం ఎస్టి, ఎస్సిలకు 200 యూనిట్లు వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, ఈపథకం అమలుతో వారికి మరింత ప్రయోజనం కలుగుతుందన్నారు.అదే బిసి వర్గాలకు అయితే 2కిలో వాట్ కు కేంద్రం 60 వేలు, రాష్ట్ర ప్రభుత్వం 20 వేలు అందించనుండగా మరో 35 వేలను లబ్దిదారులు బ్యాంకు ద్వారా రుణం పొంది 5ఏళ్ళ కాలపరిమితితో తిరిగి చెల్లించ వచ్చని అన్నారు.జిల్లాలోని అందరూ ఆర్డీవో లు వ్యక్తిగతంగా సోలార్ రూఫ్ టాప్ సెటప్ ప్రోగ్రామ్ , ప్రతి నియోజకవర్గానికి 10,000 దరఖాస్తులు వచ్చే విధంగా కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు ఎమ్మెల్యేలు, ఆర్డిఓలు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, డిఇఇలు, తహశీల్దార్లు, ఎపిఎం, ఎంఇపిఎంఎ , బ్యాంకర్లతో సమన్వయం చేసుకోవాలని, విద్యుత్ శాఖ అధికారి ఆధ్వర్యంలో కమిటీలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. డివిజన్ స్థాయిలోని మీ డిఇఇలకు కాల్ చేసి పిఎం సూర్య ఘర్ యొక్క సాధ్యాసాధ్యాలను ధృవీకరించాలని ఆర్డిఓలకు ఆదేశించారు. ఆర్డిఓ లు వ్యక్తిగతంగా సోలార్ రూఫ్ టాప్ సెటప్ ప్రోగ్రామ్ మరియు ప్రతి నియోజకవర్గానికి 10,000 దరఖాస్తులు ప్రజల దగ్గర నుంచి ఆహ్వానించాలని,
పిఎం సూర్య ఘర్ పథకం దరఖాస్తుల గురించి సమావేశం నిర్వహించడానికి ఎమ్మెల్యేలు, ఆర్డిఓలు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, డిఇఇలు, తహశీల్దార్లు, ఎపిఎం, ఎంఇపిఎంఎ , బ్యాంకర్లతో సమన్వయం చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. నియోజకవర్గ విజన్ ప్రణాళిక కమిటీ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రతి నియోజకవర్గానికి 5 మంది సభ్యులను, జిల్లా స్థాయి 5 మంది సభ్యులను ఎంపిక చేయడానికి నియోజకవర్గ విజన్ ప్రణాళిక కమిటీ నెంబర్లగా ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. నీటి నాణ్యత తనిఖీని నిరంతరం పర్యవేక్షించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, ఆర్డిఓలను ఆదేశించారు. తాగునీటి పైపులైన్లు ఎక్కడ లీకేజీ కాకుండా ముందస్తుగా మరమ్మత్తు పనులు చేపట్టాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు.

## ఖరీఫ్‌లో రైతులకు విత్తన, ఎరువుల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలి

**– జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ**



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :జిల్లాలో రైతులకు 2025బి26 ఖరీఫ్ లో పంటల సాగుకు అవసరమైన విత్తనాలు, ఎరువులు కొరత లేకుండా ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా వ్యవసాయ అధికారిని ఉమామహేశ్వరమ్మ అనంతపురం డివిజన్ వ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బందికి సూచించారు.శుక్రవారం జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయంలో అనంతపురం డివిజన్ వ్యవసాయ అధికారులు, ఏఈవోలు, రైతు సేవ కేంద్రం సిబ్బందితో జిల్లా వ్యవసాయ అధికారులు యూ ఉమామహేశ్వరం అధ్యక్షతన డివిజన్ ఏం రవి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ 2025-26 మట్టి నమూనాల సేకరణ, లక్ష్యాలు, ప్రగతి గురించి, అనంతపురం వ్యవసాయ సబ్ డివిజన్ లోని 6 మండలాలకు ఇచ్చిన లక్ష్యాలను, ప్రగతి గురించి తొలుత అధికారులు వివరించారు. జిల్లా వ్యవసాయ అధికారిని ఉమామహేశ్వరమ్మ ఖరీఫ్ 2025- 26 సంవత్సరంలో విత్తన సేకరణ , విత్తన ఉత్పత్తి, విత్తన పంపిణీలో గల నిబంధనలను వివరించారు. 2025-26 సంవత్సరం సంబంధించి అన్ని రైతు సేవ కేంద్రాలలో ఎరువులు డిమాండ్ మేరకు అందుబాటులో ఉంచడానికి రైతు భరోసా కేంద్రాల సిబ్బంది తగిన ఇండెంట్ సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో జిల్లా టెక్నికల్ వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారత చంద్రబాబుతోనే సాధ్యం

**– డ్వాక్రా సంఘాల ఏర్పాటుతో రాష్ట్ర అభివృద్ధి**

**– మహిళలకు కుట్టు మిషన్ల శిక్షణ కార్యక్రమాన్ని వినియోగించుకోవాలి**

**– ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి**



మడకశిర మేజర్ న్యూస్: రాష్ట్రంలో మహిళల అభివృద్ధి, రక్షణ కై చిత్త శుద్ధితో పనిచేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని స్థానిక శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి తెలిపారు. స్థానిక పట్టణంలోని ఆర్ అండ్ బి విశ్రాంతి భవనం వద్ద నియోజకవర్గ మహిళలకు శుక్రవారం వారు స్త్రీ శక్తి భవనాన్ని ప్రారంభించారు. అనంతరం నియోజకవర్గ మహిళలకు ఉచితంగా నిర్వహిస్తున్న కుట్టు మిషన్ల తరగతులను పరిశీలించారు. నియోజకవర్గ మహిళలకు శిక్షణ అనంతరం 2000 కుట్టు మిషన్ల ను ఉచితంగా పంపిణి చేస్తామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మడకశిర నియోజకవర్గం కర్ణాటక రాష్ట్ర సరిహద్దులో ఉన్న వెనుకబడిన ప్రాంతమని, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కర్ణాటక సరిహద్దులో ఉన్న ప్రజలకు కూడా మడకశిర ప్రాంతంలో వచ్చి పనులు చేసుకునే విధంగా పరిశ్రమలు త్వరలోనే రాబోతున్నాయన్నారు. మన ప్రాంతం భవిష్యత్తులో.సోలార్ హబ్, పారిశ్రామిక వాడలుగా అభివృద్ధి చెందుతాయన్నారు.. గత పాలకుల అసమర్థత వల్ల మడకశిర ప్రాంతం వెనకబడిందే తప్ప ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలో అన్ని విధాలుగా నియోజకవర్గంలో గార్మెంట్స్, సోలార్ పార్క్, మందు గుండ్ల తయారీ కేంద్రం, వక్క మార్కెట్ , మొదలగు పరిశ్రమలను ఏర్పాటుచేసి కరువుతో వలసలు వెళుతున్న నియోజకవర్గం కుటుంబాలకు భరోసా కల్పించామన్నార్ను. నిరుద్యోగ యువతీ యువకులకు స్థానికంగానే ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని వారు ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కురుబ కార్పొరేషన్ చైర్మన్ మడకశిర అబ్జర్వర్ దేవేంద్రప్ప, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, మండల కన్వీనర్లు, జడ్పిటిసి సభ్యులు, కౌన్సిలర్లు, అన్ని అనుబంధ సంఘాల నాయకులు, కూటమి నాయకులు, మహిళలు తదితరులు లు పాల్గొన్నారు.

## ప్రపంచ మలేరియా దినోత్సవ ర్యాలీ

అమడగూరు, మేజర్ న్యూస్: ప్రపంచ మలేరియా దినోత్సవా న్ని పురస్కరించుకొని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని మోన ఆధ్వ ర్యంలో శుక్రవారం ప్రపంచ మలేరియా దినోత్సవం సంద ర్భంగా పురవీదుల గుండా ఆరోగ్య సిబ్బంది ర్యాలీ నిర్వహిం చారు. దోమ పుట్టకూడదు , వేపాకు పొగ, దోమలకు సెగ అను నినాదంతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం బస్టాండ్ ప్రాంతంలో మానవహారం ఏర్పాటు చేసి మలేరియా పై అవగా హన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారిని మోనా మాట్లాడుతూ మలేరియానిర్మూలనకు దోమతెరలు తప్పనిసరిగా వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యా ధికారిని అపర్ణ, సిహెచ్ఓ పక్రుద్దీన్, హెల్త్ అసిస్టెంట్ ఎల్టి గాయత్రి, ఫార్మసిస్ట్ ఆశాస్, వైద్య సిబ్బంది, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.



# ఉగ్రవాదుల దుశ్చర్యలపై నిరసన..

**-టిడిపి ఆధ్వర్యంలోనల్లబ్యాడ్జీల తో నిరసన ర్యాలీ**
**-కొవ్వొత్తులతో శాంతిర్యాలీ.**



**ధర్మవరం మేజర్ న్యూస్:** జమ్మూకశ్మీర్‌లోని పెహల్గామ్‌లో హిందు వులపై ఉగ్రవాదులు జరిపిన దాడిని ఖండిస్తూ టీడీపీ నాయకులు శుక్రవారం కొవ్వొత్తులతో శాంతిర్యాలీ నిర్వహించారు. ఈ కొవ్వొత్తులతో శాంతి ర్యాలీ గాంధీసర్కిల్ నుంచి ఎన్టీఆర్ సర్కిల్ మీదుగా కళాజ్యోతి సర్కిల్‌కు చేరుకుని అక్కడ కొవ్వొత్తులతో నిరసన తెలిపారు.ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడు తూ..... మానవత్వాన్ని మరచి క్రూరంగా హత్యకు గురైన ఘటన యావత్ దేశాన్ని కలచివేసింది. ఉగ్రవాదాన్ని అంత మొందించేందుకు దేశ రక్షణ విభాగం ప్రణాళికను రూపొందించింది. బాధిత కుటుంబానికి కన్నీటి వీడ్కోలు తెలిపారు. దేశ సమగ్రతకు సమైక్యతకు భంగం కలిగిస్తున్న తీవ్రవాదులపై కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న కఠిన చర్యలకు దేశమంతా సంఘీభావం తెలిపింది. కావున నిందితులను వెంటనే పట్టుకుని కఠినంగా శిక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ సీడ్స్ రాష్ట్ర కార్పోరేషన్ డైరెక్టర్ కమతం కాటమయ్య, నాయకులు చింతలపల్లి మహేష్ చౌదరి, పట్టణ అధ్యక్షుడు పరిశే సుధాకర్, భీమినేని ప్రసాద్ నాయుడు, మాధవరెడ్డి, చిగిచెర్ల రాఘవరెడ్డి, రాంపురం శీన, రాళ్లపల్లి బాబు, కొత్తపేట ఆది, జింకల రాజన్న, పూజ మొబైల్ సాయి, 40 వార్డు ఇంచార్జ్ అశోక్, సనత్, పురుషోత్తం గౌడ్, అడ్ర మహేష్, వంట రమేష్, చింతపులుసు పెద్దన్న, అస్లాం నదిం మసీద్, బొట్టు కృష్ణ, పల్లపు రవీంద్ర, పల్లపు శివశంకర్, ఆటో వలి, షామీర్, చట్టా లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీరాజ్ దినోత్సవం

**- అవార్డు గ్రహీతలకు సన్మానం**







**బత్తలపల్లి మేజర్ న్యూస్:** పంచాయతీరాజ్ దినోత్సవాన్ని పురస్కరించుకుని బత్తలపల్లి మండలంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షురాలు బగ్గిరి త్రివేణి మరియు జడ్పిటిసి కోటి సుధ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఇటీవల వివిధ విభాగాల్లో ఉత్తమ పనితీరు కనబరిచి అవార్డులు అందుకున్న అధికారులను, సిబ్బందిని ఘనంగా సన్మానించారు.మండల పరిషత్తు అభివృద్ధి అధికారి యం.నరసింహ నాయుడు, ఉప మండల పరిషత్తు అభివృద్ధి అధికారి పి.క్రిష్టప్ప, దంపెట్ల గ్రామ పంచాయతీ కార్యదర్శి భారతిలను శాలువాలు కప్పి, పూలమాలలతో సత్కరించారు. అలాగే, ఉపాధిహామీ పథకం ఏ పీ ఓ బి.ఆదెప్ప, కార్యాలయ సిబ్బంది , సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్ మరియు టైపిస్టులను కూడా ఈ సందర్భంగా అభినందించారు. అనంతరం జరిగిన సమావేశంలో మండల అధ్యక్షురాలు బగ్గిరి త్రివేణి మాట్లాడుతూ, అవార్డులు సాధించిన అధికారులు మరియు సిబ్బంది యొక్క అంకితభావం, సమర్థత మండల పరిధిలో అభివృద్ధికి ఎంతో దోహదపడుతున్నాయని కొనియాడారు. జడ్పిటిసి కోటి సుధ మాట్లాడుతూ, పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేయడంలో ప్రతి ఒక్కరి పాత్ర ముఖ్యమైనదని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రమణ మహర్షి ఆశ్రమంలో ఘనంగా ఆరాధన ఉత్సవాలు

**-భారీ ఎత్తున పాల్గొన్న భక్తులు**



**ధర్మవరం మేజర్ న్యూస్:** పట్టణంలోని మార్కెట్ యార్డ్ నందు గల శ్రీ రమణ మహర్షి ఆశ్రమం నందు శుక్రవారం ఘనంగా ఆరాధన ఉత్సవాలు అత్యంత భక్తి ప్రపత్తుల మధ్య నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాహకులు చిప్పల వెంకప్ప ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలకు పాటు రమణ మహర్షి సంకీర్తనలను భక్తులు ఆలపించారు. ధర్మవరం పట్టణంలో గత పది సంవత్సరాలుగా ఆరాధన ఉత్సవాలు నిర్వహించడం ఆనవాయితీగా నిలుస్తోంది. శుక్రవారం కూడా పదవ ఆరాధన ఉత్సవాలు కనుల పండుగగా నిర్వహించారు. గోమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి తమ భక్తి ప్రపత్తిని చాటుకున్నారు. అనంతరం వందలాదిమంది భక్తులు కోసం నారాయణ సేవ నిర్వహించారు. నారాయణ సేవ లో వందలాదిమంది భక్తులు పాల్గొని ఆరగించారు. అనంతరం రమణ మహర్షి ఆశ్రమంలో పాల్గొన్న భక్తులందరికీ తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఆశ్రమ నిర్వాహకులు భక్తులకు ఎటువంటి లోటుపాట్లు రాకుండా ప్రత్యేక చర్యలు చేపట్టారు.

## పరిసరాల పరిశుభ్రతతో సంపూర్ణ ఆరోగ్యం



**- డాక్టర్ ఓంకార్**

**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వం వైద్యశాలలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ప్రజలకు అవగాహన కల్పిస్తూ పరిసరాల పరిశుభ్రతతో సంపూర్ణ ఆరోగ్యం అంటూ డాక్టర్ ఓంకార్ పేర్కొన్నారు. శుక్రవారం వైద్యాధికారి డాక్టర్ ఓంకార్ ఆధ్వర్యంలో ప్రపంచ మలేరియా దినోత్సవం పై ర్యాలీ అవగాహన కార్యక్రమం చేపట్టడం సందర్భంగా పురవీధులలో పరిసరాలను పరిశుభ్రత పాటించడం దోమకాటు ఆరోగ్యానికి చేటు దోమతెరలు వాడండి దోమ కాటు నుండి రక్షించుకోండి వేపాకు పొగ దోమలకు సెగ ప్రతి శుక్రవారం డ్రైడే ఫ్రైడే పాటించండి అనే నినాదాలతో ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైద్యాధికారితో పాటు సిహెచ్ఓ మనోహర్ రెడ్డి, పర్యవేక్షకులు రవీంద్ర, ఎల్టి అనిల్ కుమార్, ఏఎన్ఎంలు హెల్త్ అసిస్టెంట్ సురేష్ కుమార్, శ్రీనివాసులు ఆశలు పాల్గొనడం జరిగింది.

## 60 మందికి ఉచిత గుండె, కంటి పరీక్షలు



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల మండలంలోని గుమ్మయ్య గారి పల్లెలో వెలసిన శ్రీ మారెమ్మ దేవి ఆలయంలో ప్రతినెల శ్రీ మారెమ్మ దేవి ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ బి దేవిరాజు స్వామి ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఉచిత గుండె కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా శుక్రవారం అనంతపురం చెందిన సవేరా హాస్పిటల్ వారి సహకారంతో ఉచిత గుండె కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరంలో 60 మందికి పరీక్షలు నిర్వహించగా గుండెకు సంబంధించి 5మందిని కంటికి సంబంధించి 10మందిని ఆపరేషన్ కొరకు అనంతపురం సవేరా ఆసుపత్రికి రేఫర్ చేశారు. అనంతరం శ్రీ మారెమ్మ దేవాలయంలో గోపూజ మహ మంగళహారతి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉచిత వైద్య శిబిరానికి వచ్చిన వారికి శ్రీ మారెమ్మ దేవాలయం కు వచ్చిన భక్తులకు మృదువాని, జయరాం రెడ్డి, రంగారెడ్డి, సుబ్బమ్మ, సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి దేవిరాజు స్వామి, ఆలయ కమిటీ సభ్యులు రామ్మోహన్ రెడ్డి, పుటక శంకర, అనంతపురం సవేరా ఆస్పత్రి డాక్టర్ సందీప్, సిబ్బంది నరేంద్ర, ప్రతిమ, సౌమ్య, బాబాజాన్, అనూష, నాగరాజ్, పాల్గొన్నారు.

## వృద్ధురాలి మెడలో గొలుసు, కమ్మలు దోచుకెళ్లిన దుండగులు

**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండలంలోని చాకర్లపల్లి గేటు వద్ద ఓ వృద్ధురాలి మెడలో గొలుసు, చెవి కమ్మలు పట్టపగలే దోచుకు వెళ్ళిన దుండగులు. వివరాల్లోకి వెళితే స్నేహలత నగర్ కాలనీకి చెందిన బోయ జయమ్మ చాకర్లపల్లి రైల్వే గేట్ వద్ద జామకాయలు, మామిడికాయ లు అమ్ముకుంటూ జీవిస్తోంది. శుక్రవారం హిందూపురం వైపు నుండి ఇద్దరు యువకులు బైకుపై వచ్చి ఆమె వద్ద పండ్లు కొన్నారు. జయమ్మ యామరపాటుగా ఉన్న ఆమెను గమనించి దుండగులు ఆమె మెడలోని గొలుసు చెవులోని కమ్మలను లాక్కెళ్ళారు. బాధితురాలు స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రమేష్ బాబు తెలిపారు.

## చెస్ వల్ల మేధో సంపత్తి పెంపొందుతుంది

**- ఉచిత చెస్ శిక్షణ ప్రారంభోత్సవంలో అధ్యక్షులు రామకృష్ణ**



**ధర్మవరం మేజర్ న్యూస్:** పట్టణంలోని కళాజ్యోతిలో వేసవిలో ఉచిత శిక్షణ శిబిరాన్ని కళాజ్యోతి సంఘం ప్రసిడెంట్ నారాయణప్ప శుక్రవారం ప్రారంభిం చారు. ఈ శిక్షణ మే 25వతేదీ వరకు నెలరోజుల పాటు జరుగుతుందని ఆయనతెలిపారు. ఈపో టీలకు 150 మంది క్రీడాకారులు.ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ చెస్ వల్ల మేధోసంపత్తిని పెంపొందించుకుంటున్నారు.ఈ కార్యక్రమంలో కళా జ్యోతిసంఘం సెక్రెటరీ రామకృష్ణ, వైస్ ప్రసిడెంట్ శింగనమల రామకృష్ణ,వెంకటేష్, విశ్రాంత అధ్యాపకులు సోమశేఖర్ ప్రసాద్, కార్యదర్శి కోరామబాబు, కార్యదర్శి శాంబాబు నాగేంద్ర,క్యాం పు శిక్షకులు శివకృష్ణ. ఆదిరత్నం, కిశోర్ ఉంటుంది

## సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేస్తే చర్యలు తప్పవు

**- ఎస్సై సుధాకర్ యాదవ్**



**రామగిరి మేజర్ న్యూస్:** మండలంలోని పాపిరెడ్డిపల్లి గ్రామ పరిసరాల్లో ఇటీవల కొన్ని సంఘటనల నేపథ్యంలో, కొంతమంది వ్యక్తులు తమ స్వలాభం కోసం సామాన్య ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారు అని రామగిరి ఎస్సై సుధాకర్ యాదవ్ పేర్కొన్నారు. శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ .ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా, లేదా అలాంటి కార్యకలాపాలను ప్రోత్సహించినా, ~ సోషల్ మీడియాలో విద్వేషపూరిత, అసత్యపూరితమైన పోస్టులు చేసినా, వారిపై చట్టపరమైన చర్యలు తప్పవు అని తెలిపారు. భద్రతా చర్యల భాగంగా:గ్రామంలో 3 సోలార్ ఆధారిత సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, అవి పోలీస్ స్టేషన్‌కు 24 గంటలు లైవ్ నిఘాలో ఉండేలా ఏర్పాటు చేశారు.గ్రామ ప్రజలు అధైర్య పడకుండా, గ్రామంలో శాంతి భద్రతలు నిలిపేందుకు అన్ని రకాల భద్రతా ఏర్పాట్లు పోలీసు శాఖ ద్వారా చేపట్టబడినవి.పాపిరెడ్డిపల్లి గ్రామ ప్రజలు చైతన్యంగా, శాంతియుతంగా వ్యవహరించి, పోలీసులకు సహకరించాలని ఎస్సై సుధాకర్ యాదవ్ ప్రజలకు విన్నవించారు.

# పహల్గాం ఉగ్రదాడిని ఖండించిన ముస్లిం సోదరులు



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** కాశ్మీర్లో జరిగిన పహల్గాం ఉగ్రవాదుల దాడులకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని కుందుర్పి ముస్లిమ్ లు తీవ్రంగా ఖండించారు. మండల కేంద్రంలోని స్థానిక మసీదులో ముస్లిం నేత, మాజీ కోఆప్షన్ సభ్యుడు తాహీర్ భాషా ఆధ్వర్యంలో శుక్రవారం సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించిన ముస్లింలు దాడిలో అమరులైన వారికి నివాళులర్పిస్తూ, శాంతికి విఘాతం కలిగించే జరిగిన ఉగ్రవాద చర్యలను నిరసిస్తూ నల్లబ్యాడ్జీలు ధరించినిరసన తెలిపారు. ఈ సందర్భంగా తహీర్ మాట్లాడుతూ పహల్గామ్‌లో జరిగిన ఈ అమానవీయదాడి ప్రతి భారతీయ హృదయాన్ని తడిమిందని అమరుల త్యాగాలు వృథా కావు, ఉగ్రవాదాన్ని తుడిచిపెట్టేందుకు దేశప్రజలంతా ఐక్యంగా కదులుదాం అన్నారు. భారతీయులపై జరిగిన దాడి దేశభద్రతను లెక్కచేయకపోవడం కాదు దేశభక్తిని చూపాలి అన్నారు. ఉగ్రవాదాన్ని తిప్పికొడదాం ఉగ్రవాదం నశించాలి జై భారత్ నినాదాల భావోద్వేగంతో పహల్గాం దాడిలో వీరమరణం పొందిన వారికి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వందలాది మంది సోదరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి ఫుట్‌బాల్ పోటీలకు పులమతి విద్యార్థిని ఎంపిక



లేపాక్షి,మేజర్ న్యూస్ : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పులమతి లేపాక్షి మండలం ఎనిమిదవ తరగతి చదువుతున్న సి వర్షా జాతీయ స్థాయి ఎస్ జి ఎఫ్ అండర్ 14 రాష్ట్ర ఫుట్బాల్ జట్టు కు ఎంపిక అవడం జరిగింది. ఈ పోటీలు కొల్హాపూర్ మహారాష్ట్ర రాష్ట్రం 26 నుండి 30 వరకు జరగనున్నాయి. హిందూపురం నందు జరిగిన రాష్ట్ర స్థాయి పోటీలలో ప్రతిభ కనబరిచి జిల్లా జట్టు విజేతగా నిలవడంతో కీలకపాత్ర పోషించింది. క్రీడాకారుని ఎంపిక పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుబ్బారావు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, పాఠశాల కమిటీ చైర్మన్ నరసింహ మూర్తి, సర్పంచ్ అశ్వర్థప్ప అభినందించినట్లు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు రామాంజనేయులు తెలిపారు.

## దోమల నివారణపై ర్యాలీ నిర్వహణ..



మడకశిర మేజర్ న్యూస్:మడకశిర మండల పరిధిలోగల నీలకంఠాపురం గ్రామంలోని పి.హెచ్.సి వైద్యశాల లో వైద్యాధికారి జయవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం రోజు ప్రపంచ మలేరియ దినోత్సవం పై ర్యాలీ నిర్వహించడం జరిగినది.వైద్యశాల వద్ద నుండి గ్రామం మొత్తం ర్యాలీని నిర్వహించారు.ఈ సందర్భంగా దోమ కాటు వల్ల వచ్చే జబ్బుల గురించి మరియు వాటి నివారణ చర్యల గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు పలు విషయాలపై ప్రజలకు అవగాహన కలిగించె కార్యక్రమం చేపట్టారు ఈ ర్యాలీలో వేద్యాధికారులతో పాటు ఆశ వర్కర్లు ఎఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయం ఎదుట చలివేంద్రం ఏర్పాటు

## చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోండి



అమడగూరు,మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో శుక్రవారం తహసిల్దార్ రామ్ నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ప్రారంభించిన. తొలిత చలివేంద్రాన్ని రిబ్బన్ కట్ చేసి చలివేంద్రను ప్రారంభిం చారు. ఈ సందర్భంగా తహసీల్దార్ రామనాథ్ రెడ్డి మాట్లాడుతూ వేసవి కాలం సందర్భంగా ప్రజలు, తహసిల్దార్ కార్యాలయానికి వచ్చే ప్రజలు, వృద్ధులు, వికలాంగుల సమస్యల పరిష్కారం కోసం వచ్చే ప్రజల సౌకర్యం కోసం తహసీల్దార్ కార్యాలయం ఎదుట చలివేంద్రాన్ని ఏర్పాటు చేసామన్నారు. ముఖ్యంగా ఎండలు తీవ్రత దృష్ట్యా తాసిల్దార్ కార్యాలయానికి వచ్చే ప్రజల సౌకర్యార్థం కోసం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. మండలంలో వివిధ సమస్యల కోసం వచ్చే ప్రజలు వేషవి దృష్ట్యా త్రాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రజల దాహర్తి కోసం తహసీల్దార్ కార్యాలయం ఎదుటే చలివేంద్రం ఏర్పాటు చేశామన్నారు. మండల ప్రజలు, చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ రామ్ నాథ్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ తహశీల్దార్ మహేశ్వర్ రెడ్డి, రెవిన్యూ అధికారి రామకృష్ణారెడ్డి, విఆర్వోలు స్వామి, హరి, లక్ష్మీ నర్సప్ప, రెవెన్యూ సిబ్బంది, వీఆర్ఏలు , తదిత రులు పాల్గొన్నారు.

## పీఎం కిసాన్ జమ కాని రైతులు తమను సంప్రదించాలి

### - మండల వ్యవసాయ శాఖ అధికారి

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగ అవసరాల నిమిత్తం విడుత లవారీగా అందిస్తున్న పీఎం కిసాన్ సొమ్ము జమ కాని రైతులు రైతు సేవా కేంద్రాలను సంప్రదించాలని మండల వ్యవసాయ శాఖ అధికారి లక్ష్మీ నరసింహ కోరారు. 2019 కి ముందు పట్టాదారు పాసు పుస్తకం కలిగి అర్హత ఉన్న పీఎం కిసాన్ నిధులు కొన్ని విడత లు పొంది, ఆగిపోయిన రైతులు, పూర్తిగా అందని రైతులు తమ భూమికి సంబంధించిన వివరాలతో వ్యవసాయ శాఖ అధికారుల సంప్రదించాలన్నారు. దీనికోసం ప్రత్యేక గ్రీవెన్స్ ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. మండల రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏవో సూచించారు.

## టిడిపి సభ్యత్వ కార్డులు పంపిణీ

శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండలం సీ.బండమీదపల్లి గ్రామంలో రాష్ట్ర తెలుగు దేశం పార్టీ ఆదేశాల మేరకు శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ కార్డులను టిడిపి కార్యకర్తలకు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కాయల రమణ యాదవ్, చెన్నయ్య, ప్రతాప్, రామన్న యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# పంటల సాగుపై రైతులకు విరివిగా అవగాహన

## - లేపాక్షిలో పలు గ్రామాల్లో రైతులకు సూచనలు, సలహాలు ఇచ్చిన అధికారులు

లేపాక్షి ,మేజర్ న్యూస్ : లేపాక్షి మండల కేంద్రంలో చోలసముద్రం గ్రామంలో రైతు గంగ రత్నమ్మ రెండు ఎకరాల పొలం నందు రైతులకు వర్షాకాలం ముందు పొడి విత్తనాలు దుక్కిలో చల్లడం ద్వారా ఐదు రకాల ప్రధాన పంటలతో పాటు 20 రకాల వివిధ పంటల గింజలను కలిపి చల్లటం దీని ద్వారా తొలకరి వర్షం కురిసిన వెంటనే విత్తనాలు మొలకెత్తి భూమిని పూర్తిగా పంటలతో కప్పబడి 365 రోజులు భూమి పంటల సాగులో ఉండటం వలన భూమి సారవంతం , సూక్ష్మజీవుల సంఖ్య పెరగడం అలాగే నేలలో తేమ ఉండటం వలన నేల ఆరోగ్య కరంగా ఉండటంతో పాటు రైతులకు ఆదాయం పెరగటం కాకుండా నాణ్యమైన ఉత్పత్తులతో పాటు నికర ఆదాయం పొందవచ్చునని రైతులకు డి .ఆర్.సి ఏ డి ఏ సనావుల్లా , మండల వ్యవసాయ అధికారి డి. శ్రీలత, తెలియజేశారు. ఆదే విధంగా నాగానపల్లి గ్రామం నందు భూసా ర ఆధారిత ఎరువుల వాడకం పథకం కింద మట్టి నమూనాల సేకరణ విధానంపై రైతుకు అవగాహన కల్పించారు.ముఖ్యంగా లేపాక్షి మండలం నందు రాగులు పండించిన రైతుల ద్వారా రాగి పంట ఉత్పత్తులను కొనుగోలు కేంద్రం ద్వారా రాగి కొనుగోలు ప్రారంభించారు. ఈ సేకరణ



కార్యక్రమం ప్రాథమిక సహకార పరపతి కేంద్రం ద్వారా చేయడం జరుగుతుంది. అలాగే ప్రభుత్వం ప్రకటించిన రాగి మద్దతు ధర 4290/- క్వింటాలుకు అందజేయడం జరుగుతుందని తెలియజేశారు. రాగి కొనుగోలుకు కావలసిన గోన సంచు లు రవాణాకు సంబంధించిన ఖర్చులు ప్రభుత్వం బరిస్తుందని రైతులకు తెలియ జేశారు. ఈ సదవకా శాన్ని రైతులు రైతు సేవా కేంద్రం నందు నమోదు చేసుకొని రాగి పంట మద్దతు ధరకు అమ్ముకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ ఆర్ఎస్కే సిబ్బంది, టిడిపి నాయకులు ఆనంద్, సిటీ ఆంజనే యులు రైతులు పాల్గొన్నారు.

## సుబ్బరాయుని పల్లెలో ట్యాంకర్లతో నీటి సరఫరా



నల్లమాడ, మేజర్ న్యూస్ :మండల పరిధిలోని దొన్నికోట పంచాయతీలోని సుబ్బారాయుని పల్లి గ్రామంలో తాగునీటి సమస్య నెలకొ నడంతో గ్రామస్తులు అధికారులకు ఫిర్యాదు చేశారు. స్పందించిన అధికారులు గ్రామ సర్పంచ్ రాగినేని సరస్వతి ఆధ్వర్యంలో తాగునీటి కోసం నీటి ట్యాంకర్లు ఏర్పాటు చేసి తాగునీటి సమస్య పరిష్కారం చేసినట్లు మండల ఆర్డబ్ల్యూఎస్ అధికారిని శశికళ తెలిపారు. దీంతో గ్రామస్తులు తాగునీటి సమస్య పరిష్కరించడంతో అధికారులకు గ్రామ సర్పంచ్ కు పంచాయతీ కార్యదర్శి జనార్ధన్ రెడ్డికి కృతజ్ఞత లు తెలియజేశారు. త్వరలోనే నూతన బోరు బావులు ఏర్పాటు చేసి శాశ్వత తాగునీటి సమస్య పరిష్కరించినట్లు వారు తెలిపారు.

## ప్రపంచ మలేరియా దినోత్సవం అవగాహన ర్యాలీ

కదిరి, మేజర్ న్యూస్ : కదిరి పట్టణంలోని పడమర మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ దేవల నాయక్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రపంచ మలేరియా దినోత్సవం పురస్కరించుకొని కదిరి ఏరియా హాస్పిటల్ నందు సమావేశం, వైద్య సిబ్బంది తో కలిసి పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఆస్పత్రి సూపరిడెంట్ డాక్టర్ హుస్సేన్ మాట్లాడుతూ దోమ పుట్టకూడదు, దోమ కుట్టకూడదు అనే నిదానంతో పాటు ప్రతి శుక్రవారం డ్రైడే ఫ్రైడే గా పాటించాలని సూచించారు. అంటే ప్రతి శుక్రవారం ఇంట్లో ఉన్న నీరు చుట్టు పక్కల ఉన్న మురికి నీరును టైర్లు కొబ్బరి చిప్పలు, కూలర్లు దీనిలో ఉన్న నీళ్లను పారబోసి ఇండ్లంతా శుభ్రంగా చేసుకొని డ్రైగా పాటించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ సూచీ శుభ్రతను పాటించా లని పరిసరాలను శుభ్రంగా ఉంచుకో వాలని సూచించారు. మలేరియా అంతం మన పంతం అని 20 30 సంవత్సరానికి మలేరియాను అంతం చేయాలని దానికి అందరూ సహకరిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో నిజాం వలి కాలనీ యు పి హెచ్ సి డాక్టర్ ప్రశాంతు, ఆరోగ్య కార్యకర్తలు ఆశలు అందరూ పాల్గొని జయప్రదం చేశారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## నేడు అమరాపురం మండలంలో సర్వసభ్య సమావేశం..



అమరాపురం మేజర్ న్యూస్:సత్యసాయి జిల్లా అమరాపురం మండల సాధారణ సర్వసభ్య సమావేశాన్ని నేడు,అనగా 26.వ, తేదీ శనివారం రోజు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో రామారావు తెలియపరిచారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోని సమావేశ భవనం నందు ఉదయం10.30 ని,కి ఎంపీపీ ఈరన్న ఆధ్వర్యంలో జరిగే ఈ సమావేశానికి జడ్పిటిసి,ఎంపీటీసీ,కోఆప్షన్ సభ్యులు సర్పంచులు వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు తమ నివేదికలతో తప్పక హాజరు కావాలని ఎంపీడీవో కోరారు.

## 30న మహా కుంభాభిషేకానికి రొళ్ల ఎస్ఐకి ప్రత్యేక ఆహ్వానం..



రొళ్ల మేజర్ న్యూస్: రొళ్ల మండల పరిధిలో గల కొత్తపాళ్యం లో వెలసిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి మహా కుంబాభిషేకం , సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ భూమి పూజ కార్యక్రమాలకు ఈనెల 30వ తేదీ జరుగు పలు పూజా కార్యక్రమాలకు రొళ్ల ఎస్,ఐ,రామాంజనేయులు కు ఆలయ ధర్మకర్త గోవిందరాజులు కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంచార్జ్, చంద్రశేఖర్, దేవరాజ్, తదితరులు శాలువా కప్పి సన్మానించి ప్రత్యేకంగా ఆహ్వానించారు.

## రైతులకు 300 ట్రాన్స్ ఫార్మర్‌ల పంపిణీ



మడకశిర మేజర్ న్యూస్: స్థానిక పట్టణం లోని హిందూపురం ప్రధాన రహదారి వద్ద ఉన్న విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద నియోజకవర్గ వ్యవసాయరైతులకు 300 విధ్యుత్ ట్రాన్స్ ఫార్మర్లను ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పార్టీలకు అతీతంగా వ్యవసాయ రైతులకు విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ లను పంపిణీ చేస్తామన్నారు.. గతంలో వ్యవసాయం రైతులకు విద్యుత్ కనెక్షన్ కావాలన్న ట్రాన్స్ ఫార్మర్ కావాలన్నా గత పాలకులకు కప్పం కట్టవలసి ఉండేదన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం రైతులకు అండగా నిలిచి వారిని ఆదుకుంటుందన్నారు. విద్యుత్ కనెక్షన్లు, ట్రాన్స్ఫార్మర్లలబిగింపు వంటి కార్యక్రమాలలో రైతుల వద్ద డబ్బులు వసూలు చేస్తే అధికారులకు కఠిన చర్యలు తీసుకుంటామని వారు అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, మండల కన్వీనర్లు, జడ్పిటిసి సభ్యులు, మార్కెట్ యార్డ్ చైర్మన్ గురుమూర్తి స్వామి, వ్యవసాయ రైతులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ప్రాణాంతక వ్యాధి మలేరియాను నిర్మూలిద్దాం..




**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** ప్రపంచవ్యాప్తంగా ఎంతోమంది ప్రాణాంతక వ్యాధి మలేరియా బారినపడి ప్రాణాలు పోగొట్టుకున్నారని, ప్రాణాంతక వ్యాధి మలేరియాను నిర్మూలిద్దామని శ్రీ సత్య సాయి జిల్లా వైద్య , ఆరోగ్య శాఖ అధికారిని ఫిరోజా బేగం పేర్కొన్నారు. ప్రపంచ మలేరియా దినోత్సవ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పుట్టపర్తి లో ఏర్పాటుచేసిన సమావేశంలో శుక్రవారం పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఏప్రిల్ 25న ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మందిని ప్రభావితం చేస్తున్న ప్రాణాంతక వ్యాధి మలేరియా అని, ప్రపంచ ఆరోగ్య సంస్థ గణాంకాల ప్రకారం 16 దేశాల్లో దాదాపు 3.3 బిలియన్ ప్రజలు మలేరియా బారిన పడే ప్రమాదంలో ఉన్నారని, 2012లో ఈ వ్యాధి బారిన పడి ఆరు లక్షల 27 వేల మంది ప్రాణాలు కోల్పోయారని వీరిలో ఎక్కువ మంది పిల్లలు ఉండడం చాలా బాధాకరమని అనంతరం 2010 - 2015 మధ్యకాలంలో మరణాల సంఖ్య 29 శాతానికి తగ్గిపోవడం సానుకూల పరిణామమని దీనిని పూర్తిగా నిర్మూలించడానికి చర్యలు చేపట్టాలని కోరారు." మలేరియా అంతం మనతోనే " అనే నినాద, అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ప్రతి ఒక్కరూ మలేరియా నిర్మూలించడానికి సహకరించాలని, ప్రజలు ఆరోగ్య వంతమైన జీవనం సాగించాలని, పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని, పరిసరాలు,వ్యక్తి గత శుభ్రత, పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని, డ్రైడే ఫ్రైడే పాటించి జ్వరాల బారిన పడకుండ ఉండాలని అవగాహన కల్పించి, దోమ పుట్ట కూడదు, కుట్ట కూడదు, చిన్నదోమ పెను ప్రమాదం, దోమతెరలు వాడండి, దోమకాటు పెను ప్రమాదమని, నీటి నిల్వలు దోమలకు ఆవాసాలు, వేపాకు పొగ దోమలుకు సెగ అనీ తెలిపియజేసి, మలేరియా, డెంగ్యూ వంటి వాటిని దూరంపెట్టండని కోరారు అనంతరం యనమలపల్లి లో ర్యాలీ నిర్వహించి మానవహారం ఏర్పాటు చేశారు. మానవ హారం గా ఏర్పడి మలేరియా నిర్మూలనకు సిబ్బంది తో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమములో వైద్యాధికారులు డాక్టర్ జ్యోత్స్న , డాక్టర్ ముని చంద్రిక, సామాజిక ఆరోగ్య అధికారి నగేష్, ఏ ఎం ఓ లక్ష్మి నాయక్, మునిసిపల్ శానిటరీఇన్స్పెక్టర్ శివయ్య, డిఎంఒ ఆఫీస్ సిబ్బంది రమణయ్య, వెంకటేష్, గోపినాయక్, ఎంఎస్‌యు ఓ రమణయ్య, వి గఫార్ సూపర్వైసర్లు . రమణ ఎమ్మెల్ హెచ్ పి చంద్రకళ, సుశీలమ్మ, రామలక్ష్మి , ఏఎన్ఎంలు ,ఆషలు సిబ్బంది పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

# ప్రధానమంత్రి నేతృత్వంలో దేశం అభివృద్ధి పథంలో పయనిస్తోంది

## - కేంద్ర ఆర్థిక శాఖ సహాయ రాష్ట్ర మంత్రి పంకజ్ చౌదరి



గోరంట్ల, మేజర్ న్యూస్ : భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో దేశం అభివృద్ధి పథంలో పయనిస్తుందని కేంద్ర ఆర్థిక శాఖ సహాయ రాష్ట్ర మంత్రి పంకజ్ చౌదరి పేర్కొన్నారు. ఆయన పాలసముద్రంలో నాసిన్ వద్ద పలు అభివృద్ధి కార్యక్రమాలలో కేంద్ర మంత్రులు పాల్గొన్నారు. పాలసముద్రంలోని నేషనల్ అకాడమీ ఆఫ్ కస్టమ్స్ ఇన్డైరెక్ట్ టాక్సెస్ అండ్ నార్కోటిక్స్ అకాడమిలో 75వ ఇండియన్ రెవిన్యూ సర్వీసెస్ (ఐ ఆర్ ఎస్) పాసింగ్ ఔట్ పరేడ్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్ర ఆర్థిక శాఖ సహాయ రాష్ట్ర మంత్రి పంకజ్ చౌదరి హాజరయ్యారు. రెండవసారి నాసిన్ అకాడమీకి వచ్చిన మంత్రి పరేడ్ ను పరిశీలించి, ట్రైనీ ఐపీఎస్ ల నుంచి గౌరవవందనం స్వీకరించారు. అనంతరం ట్రైనీ ఆఫీసర్లకు బంగారు పథకాలను అందించారు. ఈ సందర్భంగా మంత్రి పంకజ్ చౌదరి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోడీ నేతృత్వంలో దేశం అభివృద్ధి పథంలో నడుస్తోందన్నారు. స్టార్టప్ ఇండియా, స్టాండప్ ఇండియా, ప్రధానమంత్రి ముద్ర యోజన పథకాలు ప్రవేశపెట్టి పేద బలహీనవర్గాల యువతి యువకులకు ఉపాధి కల్పించడమే ముఖ్య ఉద్దేశంగా పనిచేస్తుందన్నారు. 2047 నాటికి వికసిత భారత్ ద్వారా భారతదేశ దిశా దశ నిర్దేశాన్ని మార్చడమే ముఖ్య ఉద్దేశమని పంకజ్ చౌదరి తెలిపారు.

ప్రపంచ స్థాయి వసతులు కలిగిన ఈ నాసిన్ అకాడమీలో రెండవ బ్యాచ్ లో42 మంది అధికారులు ఉన్నారు వీరులు 25 మంది పురుషులు,17 మంది మహిళా అధికారులు ఉన్నారు, వీరిలో రాయల్ గవర్నమెంట్ ఆఫ్ భూటాన్ చెందినవారు 5 మంది అధికారులు ఉన్నారు. రెండవ బ్యాచ్ అధికారుల పాసింగౌట్ పారెడ్ కి హాజరు కావడం సంతోషంగా ఉందన్నారు. మన మిత్ర దేశమైన భూటాన్ అధికారులు కూడ ఇక్కడ ట్రైనింగ్ కావడం ఇరు దేశాల మైత్రికి దోహదపడుతుందన్నారు. ప్రధానమంత్రి నరేద్ర మోదీ భారతదేశ అభివృద్ధి, యువత కోసం ఎన్నో ఆకర్షణీయ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. సేవభావం, దేశ భక్తితో విధులు నిర్వహించాలని ప్రధానిమోదీ భావనను మనసులో ఉంచుకుని తమ తమ విధుల్లో ప్రతిభ చాటాలన్నారు. పాలసముద్రంలోని ఈ అకాడమీ నిర్వహణలో ఛైర్మెన్ సంజయ్ కుమార్ అగ్రవాల్, డైరెక్టర్ జనరల్ డా సుబ్రహ్మణ్యం యొక్క పాత్ర కీలకమన్నారు. భవిష్యత్తులో మరింత మంది సమర్థత కలిగిన అధికారులు దేశ సేవ చేయడం కోసం ఈ అకాడమీ నుంచే రావడంజరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో సిబిఐసి బోర్డు మెంబర్ అరుణ, నారాయణ గుప్త, తదితరులు పాల్గొన్నారు.



# నీటి ఎద్దడి లేకుండా ఎమ్మెల్యే జేసీ శాశ్వత పరిష్కారం

## - హర్షం వ్యక్తం చేసిన యాడికి ప్రజలు

యాడికి మేజర్ న్యూస్: వేసవికాలంలో దృష్టిలో ఉంచుకొని నీటి ఎందడి రాకుండా తాడిపత్రి నియోజకవర్గ వ్యాప్తంగా ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా యాడికి మండల కేంద్రంలో నీటి సమస్య లేకుండా ఎమ్మెల్యే చొరవతో శుక్రవారం అధికారులు మరమ్మత్తులు చేశారు. యాడికి కొండ మీద ఉన్న కే.ఎల్.6 లక్షల సామర్థ్యం గల నీటి ట్యాంకు నుండి పలు కాలనీలకు మంచినీటి సరఫరా కోసం గుజరాత్ నుండి తెప్పించిన ఎం.ఎక్స్ పైపులు, 8 ఇంచుల గేటు వాళ్ళు అధునాతన పరికరాలు ఏర్పాటు చేసి నీటి ఎందడికి శాశ్వత పరిష్కారం చూపారు. దీంతో యాడికి పట్టణ ప్రజలు హ ర్షం వ్యక్తం చేసి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలోఆర్డబ్ల్యూఎస్ డి.ఈ. రామ్ గోపాల్ రెడ్డి, ఎం.పీ.డీ.వో. వీర్రాజు, పంచాయతీ ఈ.వో. అశ్వత్థ నాయుడు , ఆర్డబ్ల్యూఎస్ ఏ.ఈ. మహేశ్వర రావు , క్లాస్ వన్ కాంట్రాక్టర్ హరినాథ్ రెడ్డి, సచివాలయ ఇంజనీర్లు, తదితరులు పాల్గొన్నారు.

# రూరల్ సీఐ రాజకుమార్‌కు ఆహ్వానం

మడకశిర, మేజర్ న్యూస్ : స్థానిక పట్టణంలోని పోలీస్ స్టేషన్ వద్ద శుక్రవారం కొత్తపాలెం వెంకటేశ్వర స్వామి ఆలయ ధర్మకర్త గోవిందరాజులు, కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంచార్జ్ చంద్రశేఖర్ కలిసి రూరల్ సిఐ రాజ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. తొలుతగా ఆయనకు వారు శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రోళ్ళ మండల పరిధిలో గల కొత్తపాలెం గ్రామంలో ప్రసిద్ధి చెందిన శ్రీదేవి గోదాదేవి సమేత వెంకటేశ్వరస్వామి వారి మహా కుంభాభిషేక కార్యక్రమానికి అదేవిధంగా కే. టి. డి. సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కు భూమి పూజ కార్యక్రమాలను ఇదే నెల 30వ తేదీన నిర్వహిస్తున్నామన్నారు. కావున ఈ శుభ కార్యక్రమాలకు తమరు తప్పకుండా హాజరు కావాలని రూరల్ సిఐ రాజ్ కుమార్ ను వారు ఆహ్వాన పత్రికను అందజేశారు.. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర స్వామి ఆలయ ధర్మకర్త గోవిందరాజు, కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇన్చార్జ్ చంద్రశేఖర్. దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

# మలేరియా నిర్మూలనే ధ్యేయంగా అవగాహన ర్యాలీ

## - డియంహెచ్ఓ డా. ఈ బి దేవి



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : ఏప్రిల్ 25 ప్రపంచ మలేరియా దినోత్సవం ను పురస్కరించుకొని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ మలేరియా విభాగం అధికారి ఓబులు పర్యవేక్షణలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ భ్రమరాంబికా దేవి జండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. అంతకుముందు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి మలేరియా వ్యాధి నిర్మూలనకు తీసుకొనవలసిన జాగ్రత్తల గురించి, చేపట్టవలసిన చర్యల గురించి,జిల్లాలో గత మూడు సంవత్సరముల నుండి నమోదైన కేసుల గురించి మీడియాకు వివరించారు. 2030 సంవత్సరం నాటికి మలేరియా వ్యాధిని నిర్మూలించడానికి ప్రతి ఒక్కరు ఇప్పటినుండే కృషి చేయాలని తెలియజేశారు.జిల్లా మలేరియా అధికారి ఓబులు ఫ్రైడే డ్రై డే,వెక్టర్ కంట్రోల్ హైజిన్ కార్యక్రమాలను చక్కగా నిర్వహించి ప్రజలకు దోమలు పుట్టకుండా కుట్టకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి విస్తృత అవగాహన కల్పించినట్లయితే దోమల వల్ల వచ్చే జబ్బుల నుండి రక్షణ కలుగుతుందని తెలిపారు. మలేరియా అవగాహన ర్యాలీ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం నుండి ప్రారంభించి చిన్న దోమ -పెద్ద ప్రమాదం, దోమ పుట్టరాదు- దోమ కుట్టరాదు,ప్రతి శుక్రవారం డ్రైడే పాటించండి, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోండి, వేపాకు పొగ- దోమలకు సెగ,మలేరియా అంతం -వైద్యశాఖ పంతం అంటూ నినాదాలతో తెలుగు తల్లి విగ్రహం వరకు సాగి అక్కడి నుండి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి వరకు వచ్చి మానవహారంగా ఏర్పడి వైద్య ఆరోగ్య సిబ్బంది అయిన మేము విధి నిర్వహణలో మా విద్యుక్త ధర్మాలను పాటించి దోమల ద్వారా వచ్చే వ్యాధుల నుండి మనల్ని మనం రక్షించుకోవడంతోపాటు ప్రతి ఒక్కరం దోమల సంతానోత్పత్తి చేసే ప్రదేశాలను సమూలంగా నిర్మూలిస్తామని ప్రజలందరికీ దోమల ద్వారా వచ్చే వ్యాధుల పట్ల అవగాహన కల్పిస్తామని ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించుటలో మా వంతు పాత్ర పోషిస్తామని వైద్య ఆరోగ్యశాఖ పురోగతికి పాటుపడటమే కాక ప్రజాభిన్నతికి ఎనలేని సేవలు అందిస్తామని త్రికరణ శుద్ధిగా ప్రతిజ్ఞ చేశారు.

ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి నారాయణస్వామి, నర్సింగ్ హోమ్స్ అసోసియేషన్ వైస్ ప్రసిడెంట్ ,డా అంజనకుమార్ కోడె , సహాయ మలేరియా అధికారి సత్యనారాయణ, ఇంచార్జ్ డెమో త్యాగరాజు,డిప్యూటీ హెచ్ఈఓ గంగాధర్, మలేరియా విభాగం సబ్ యూనిట్ అధికారులు,సూపర్వైజర్లు, సిబ్బంది, ప్రభుత్వ, ప్రైవేటు నర్సింగ్ కళాశాలల విద్యార్థినులు,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఆంజనేయ ఆలయం

## పునః ప్రతిష్టాపన పూజ కార్యక్రమలు ప్రారంభం

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** ఆంజనేయ స్వామి దేవాలయం పునః ప్రతిష్టాపన పూజా కార్యక్రమాలు నేటి నుండి ప్రారంభించనున్నారని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. గోరంట్ల మండలం చౌండూరు వాండ్లపల్లి గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి గుడి, ధ్వజస్తంభం ప్రతిష్ట కార్యక్రమాన్ని ఈ నెల 30వ తేదీన నిర్వహించునున్నట్లు వారు తెలిపారు. గతంలో వున్న పురాతన ఆంజనేయ స్వామి దేవాలయాన్ని తొలగించి అదే స్థానంలో లక్షలాది రూపాయలు వెక్షించి గుడి నిర్మాణాన్ని పూర్తి చేయడం జరిగింది. ఈ గుడి నిర్మాణం మొత్తం రాతి తోనే ఎంతో సుందరంగా నిర్మించారు. గుడి ముందు భాగాన 42 అడుగుల ధ్వజస్తంభం ఏర్పాటు చేశారు. ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమాలు 26వ తేదీన ఉదయం 8 గంటలకు కలశస్థాపన, సాయంత్రం ఐదు గంటల నుండి గురు



ప్రార్థన గణపతి పూజతో పూజా కార్యక్రమాలు మొదలవుతాయని తెలిపారు. 27వ తేదీన ఉదయం 8 గంటలకు కలశారాధన, జలధివాసం, సాయంత్రం శ్రీరామచంద్రస్వామి హోమము నిర్వహించనున్నామని. 28వ తేదీన శ్రీ రుద్ర పారాయణము నారాయణ ఉపనిషత్తు పారాయణములు. సాయంత్రం పాపమాన సూక్త హోమము, ఆదివాసాంగ హోమం. 29న జ్ఞానాధివాసము, వస్త్రాది వాసము, అన్న ప్రసాద వినియోగం తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నారు. అంతేకాక ఆఖరి రోజున 30వ తేదీన ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన, మరియు ధ్వజస్తంభం ప్రతిష్ట కార్యక్రమము నిర్వహించనున్నామని అనంతరం అన్నప్రసాద పంపిణీ కార్యక్రమం ఉంటుందని, పూజా కార్యక్రమాల్లో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొనాలని వారు కోరారు.

## ఆర్టీసీ ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాలి

**-1/19 సర్క్యూలర్ను అమలు చేయాలి**
**-పీఆర్సీ కమీషన్ ను వెంటనే నియమించాలి.**
**ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు దామోదర్ రావు**
**జిల్లా అధ్యక్షులు నాగార్జున రెడ్డి.**



**ధర్మవరం మేజర్ న్యూస్:** గత టీడీపీ ప్రభుత్వంలో సాధించుకున్న 1/2019 సర్క్యూలర్ను అమలుపరచాలని ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షు లు దామోదర్రావ్ డిమాండ్ చేశారు. స్థానిక ఎన్జీఓ హోంలో శుక్రవారం ఈయూ జిల్లా అధ్యక్షులు నాగార్జునరెడ్డి అధ్యక్షతన జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు దామోదరరావు. కార్యదర్శులు నరసయ్యలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఉద్యోగులకు గత ఆరేళ్లుగా పెండింగ్ పెట్టిన పదోన్నతులకు ప్రభుత్వం వెంటనే గ్రీన్ సిగ్నల్ ఇచ్చి ఆర్టీసీలో పనిచేస్తున్న క్లాస్ 4 ఉద్యోగుల నుండి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వరకు పదోన్నతుల కోసం 3500 మంది ఉద్యోగులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. గత 12 ఏళ్లుగా ఆర్టీసీ కారుణ్య నియామకాలు తప్ప ప్రభుత్వం ద్వారా ఇచ్చిన నోటిఫికేషన్తో ఒక్క ఉద్యోగం కూడా నియామకం జరగలేదు. దీంతో ప్రస్తుత ఆర్టీసీలో దాదాపు 11 వేల వరకు వివిధ కేటగిరీలో ఖాళీలు ఉన్నాయి. వీటిని భర్తీ చేసుకునేందుకు ప్రభుత్వం అనుమతులు ఇచ్చి రాష్ట్రంలో ఉన్న బడుగు, బలహీన వర్గాలకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. ఉద్యోగులకు అరియర్స్, డి ఎ బకాయిలతోపాటు టిఆర్సి కమిషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులకు ఈ హెచ్ ఏ ఎస్ ద్వారా సరైన వైద్య సౌకర్యాలు అందక సంవత్సరానికి దాదాపు 350 మంది వరకు చనిపోతున్నందున పాత పద్ధతిలో ఆర్టీసీ ఉద్యోగులకు వైద్య సౌకర్యాల కోసం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఆర్టీసీలో హయ్యర్ పెన్షన్ కోసం సుప్రీంకోర్టు ప్రకారం ఆర్టిసి ఎండి అవకాశం కల్పించినప్పటికీ ఈపీఎఫ్ ఎఫ్ భర్కపూర్ లో ఉన్న ప్రొవిడెంట్ కమిషనర్ కార్యాలయం నుండి నిర్ధాక్షణంగా తిరస్కరించిన ఎనిమిది వేల మందికి హయ్యర్ పెన్షన్ రాకుండా పోయిందని వీరందరికీ న్యాయం చేయాలని ఈయూ కృషి కృషి చేస్తున్నాను. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి నబి రసూల్, కడప జోన్ ఈయూ అధ్యక్షులు కేకే కుమార్, జోనల్ కార్యదర్శి రాజశేఖర్ జిల్లా కార్యదర్శి జివైపి రావు, మండల నాయకులు శేఖర్, అరుణమ్మ, జిల్లా నాయకులు నారాయణస్వామి, ఆర్ ఎన్ రెడ్డి, ఏవీవీ ప్రసాద్, రమణప్ప, కెసిఆర్ వాసు, నరసింహులు, సుమోశీన పాల్గొన్నారు.

### ఉగ్ర దాడికి నిరసనగా క్యాండిల్స్‌తో నిరసన

**పుట్లూరు,మేజర్ న్యూస్ :**పుట్లూరు మండలంలో జమ్మూ కాశ్మీర్ లోని పహల్గామలో హిందువులపై దాడికి నిరసనగా బిజేపి ఆధ్వర్యంలో క్యాండిల్స్ తో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఇటువంటి దాడులు ఇంకెన్నడు జరగకుండా ఉండేలా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చాలా కఠినమైన నిర్ణయాలు తీసుకోవాలన్నారు. సట్లెజ్ నది ఒప్పందాలు రద్దు, పాకిస్తాన్ దేశంతో క్రీడలు రద్దు, అంతర్జాతీయ వ్యవహారాలు పాకిస్తాన్ తో రద్దు, చాలా కఠినమైన నిర్ణయాలు తీసుకుని, పాకిస్తాన్ ఉగ్రవాదులను కట్టడి చేసేందుకు చాలా ప్రయత్నాలు చేస్తున్నారు. ఇకపై నిఘా వర్గాల ద్వారా ఈ ఉగ్రవాద స్థావరాలన్నీ కనిపెట్టి, వాటిని నేలమట్టం చేసేందుకు చూస్తున్నారు. భారతదేశంలో జరిగిన దాడులలో 30 మంది మరణాలు చాలా గోరంగా, అతికిరాతకంగా చంపడం చాలా బాధాకరం .హిందువులని తెలుసుకొని మరీ చంపడం చాలా ఘోరం. దాడులలో చనిపోయిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. ఇలాంటి దాడులు ఎక్కడ ఏ దేశంలో కూడా జరగకుండా చూడాలన్నారు. కఠినమైన శిక్ష విధించాలని, దాడి చేయాలంటే భయపడే విధంగా చేయాలని, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చాలా దృఢమైన నిర్ణయాలు తీసుకుని ముందుకు పోవాలని కోరారు.



### బెలుగుప్ప ప్రభుత్వ వైద్యశాలలో మలేరియా దినోత్సవం



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండలంలోని స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో శుక్రవారంప్రపంచ మలేరియా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో అవగాహన కార్యక్రమాలు, మరియు ప్రతిజ్ఞ నిర్వఉంచారు. అనంతరం మాట్లాడుతూ మలేరియా అంతం మనతోనే, ఆరోగ్య సంరక్షణలో మలేరియా వ్యాధిపై అవగాహన పెంచుకోవడం మన బాధ్యత మలేరియా అంతం- మన పంతం. మలేరియా, డెంగ్యూ వంటి ప్రాణాంతక వ్యాధుల నుండి రక్షణ కల్పించామన్నారు. కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మీ నాయక్ (జోనల్ మలేరియా ఆఫీసర్ కడప) డాక్టర్ కార్తీక్ కుమార్ రెడ్డి మరియు డాక్టర్ టి. ప్రియాంక ఫ్రైడే డ్రైడే గా పాటించాలని మరియు (వెక్టార్ కంట్రోల్ హైజీన్) వేక్టర్ కంట్రోల్ ఐజిన్ కార్యక్రమాలు అందరిలో మార్పు వస్తే మలేరియా అంతమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ విజయ్ కుమార్, కోదండరామిరెడ్డి,కెవి రమణ, సరోజ, వసంత, హెల్త్ అసిస్టెంట్, వీరశేఖర్, అజయ్ కుమార్, నవీన్ ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది మరియు ఆశా వర్కర్స్ పాల్గొనడం జరిగినది.

### దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి.

**-దేశవ్యాప్త సమ్మె పోస్టర్లను విడుదల చేస్తున్న సీపీఎం,సీఐటీయూ నాయకులు.**



**ధర్మవరం మేజర్ న్యూస్:** కేంద్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ 20వతేదీ చేపట్టే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూమండల కన్వీనర్ జేవీరమణ, జేవీవీ జిల్లా కార్యదర్శి డాక్టర్ ఆదిశేషు పిలుపునిచ్చారు. స్థానిక సీపీఎం పార్టీ కార్యాలయంలో శుక్రవారం దేశవ్యాప్త సమ్మె పోస్టర్ను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... 44 కార్మిక చట్టాలలో 29 కార్మిక చట్టాలను నాలుగు కార్మిక కోట్లుగా కేంద్ర ప్రభుత్వం అనేక రకాలుగా జరుపుకుంది. గతంలో వైఎస్ఆర్ ప్రభుత్వం కార్మిక చట్టాలకు సంబంధించిన బృందానికి మన రాష్ట్ర ప్రభుత్వం తిరుపతిలో అతిధ్యం. కూడా ఇచ్చి కేంద్ర ప్రభుత్వంసంపూర్ణ మద్దతు తెలపడం జరిగింది. కార్మిక హక్కులు కాలరాస్తూ కేంద్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ 20వ తేదీ దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం నాయకులు ఎస్ హెచ్ భాష, సిఐటియు మండల కో కన్వీనర్ అయూబ్ భాష, ఎల్. ఆదినారాయణ, హైదర్ వలీ పాల్గొన్నారు.

### సిపిఎం నుండి సిపిఐలో ముగ్గురు చేరిక

**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** జిల్లా సిపిఐ పార్టీ జిల్లా కార్యాలయంలో సోమందేపల్లి మండలం సిపిఎం నాయకులకు సిపిఐ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ వారి సమక్షంలో సిపిఎం నాయకులు రాజగోపాల్, చాంద్ బాషా, శీలా నారాయణస్వామి చేరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సిపిఐ సిద్ధాంతాలు నచ్చి సిపిఐ పార్టీలోకి రావడం జరిగింది అని మండలంలో ఉన్న రైతులు, కార్మికులు, వ్యవసాయ కూలీలు, దళితులు, గిరిజనులు, విద్యార్థులు, మహిళలు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం పోరాటం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బాలస్వామి, ఏఐటీయూసీ జిల్లా నాయకులు రమేష్ తదితరులు పాల్గొన్నారు.



### జీవిఆర్ బలిజ ఉచిత వివాహ పరిచయ వేదికను సద్వినియోగం చేసుకోండి



గోరంట్ల, మేజర్ న్యూస్ : జీవిఆర్ మ్యాట్రిమోని ఆధ్వర్యంలో బలిజ ఉచిత వివాహ పరిచయ వేదికను బలిజ కులస్తులు సద్వినియోగం చేసుకోవాలని సోమశేఖర్ కోరారు. ఈ నెల 27వ తేదీన ఆదివారం ఉదయం 10 గంటలకు గోరంట్ల పట్టణములోనీ కే ఎన్ బి ఫంక్షన్ హాల్ (ఆర్కే థియేటర్) 35వ జి.వి.ఆర్ ఉచిత బలిజ వివాహ పరిచయ వేదిక కార్యక్రమము జరుగును. కావున పెళ్లి కానీ యువతి యువకులు మరియు డైవర్స్ పొందినవారు మరియు భర్త లేక భార్య చనిపోయిన వారు మీ యొక్క కార్డు సైజ్ ఫోటోతో హాజరు కావాలని కోరడమైనది. గోరంట్ల పరిసర ప్రాంతాలలో గల బలిజ వంశీయులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా జి.వి.ఆర్ మాట్రిమోని నిర్వాహకులు జీవి రమణ, ఇతర ప్రముఖులు హాజరు అవుతారని ఆయన తెలిపారు.

### పెహల్గాం ఉగ్రవాద దాడి పిరికిపందల చర్య..

**-జనసేన**

**శింగనమల,మేజర్ న్యూస్ :** జమ్మూ కాశ్మీర్ ఉగ్రవాద దాడులను ఖండిస్తూ జనసేన పార్టీ ఆధ్వర్యంలో మూడు రోజుల సంతాప దినాలు పాటించడం జరిగింది మూడవరోజు శింగనమలలోని రామాలయం వద్ద నుండి కొవ్వొత్తులతో ర్యాలీ చేపట్టి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద మానవహారంగా ఏర్పడి నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శింగనమల నియోజకవర్గ ఇంఛార్జ్‌బు సాకే మురళీకృష్ణ,జిల్లా ఉపాధ్యక్షుడు అంకే ఈశ్వరయ్య,జిల్లా కార్యదర్శి చొప్ప చంద్రా , బొమ్మన పురుషోత్తం రెడ్డి ,దివే కృష్ణమూర్తి, మండల ఉపాధ్యక్షుడు సాయి శంకర్, రామాంజీ నాయక్,మాధవ,రామాంజినేయులు,టిడిపి ఖాదర్ వలి, గంజికుంట రామకృష్ణ , ఎర్రి స్వామి , కుళ్లాయప్ప ,తుపాకుల భాస్కర్ ,నాగేంద్ర, రాఘవేంద్ర, మహేశ్ గౌడ్,రవి సుధాకర్ , నాగరాజు , రఘు,వినోదం లోకేష్ , జనసైనికులు పాల్గొన్నారు.



# రెన్యువల్ గడువు ముగుస్తోంది

## - సార్లు.. ఎప్పుడు వస్తారో..? రైతుల ఆవేదన

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : పంట రుణాల రెన్యువల్స్ గడువు ముగుస్తుంది. సమయంలో అందించాల్సిన రుణాల రెన్యువల్స్ కు అవసరమైన వన్ బి, అడంగల్ లు అందించాల్సిన రెవెన్యూ అధికారులు అందుబాటులో లేకపోవడంతో వారు ఎప్పుడు వస్తారో అని మండు వేసవిలో తాము ఇబ్బందులకు గురి అవుతున్నట్లు పలు గ్రామాల రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో పంట రుణాలకు అవసరమైన వన్ బి, అడంగల్ లను మీసేవా కేంద్రాల ద్వారా సులభంగా పొందే వారమని, ప్రభుత్వం భూముల రీ సర్వే చేపట్టడంతో భూముల వివరాలను ఆన్లైన్లో నిలిపివేయడం జరిగిందని, వన్ బి అడంగల్ అవసరమైన రైతులు వాటికి సంబంధించిన వివరాలతో రెవెన్యూ అధికారులకు వినతిపత్రం అందజేసిన వాటిని పరిశీలించి అధికారులు మ్యాన్యువల్గా వాటిని అందించడం జరుగుతుంది, కాగా సంబంధిత రెవెన్యూ అధికారులు ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇతర పనులకు హాజరవుతూ, కార్యాలయంలో అందుబాటులో ఉండడం లేదన్నారు. పంటలు నివాసకు అవసరమైన వివరాల కోసం ప్రతి నిత్యం వందలాది మంది రైతులు కార్యాలయాల వద్ద మండువేసవిలో పడిగాపులు పడుతున్నారన్నారు. సకాలం లో పంట రుణాలు రెన్యువల్ చేయకపో యినా అవి నిలిచి పోయే ప్రమాదం ఉందని తద్వారా భవిష్యత్తులో ప్రభుత్వం అందించే సహాయం కోల్పోవాల్సిన పరిస్థితి నెలకొంది అన్నారు. తద్వారా రుణభారం పెరిగే అవకాశం ఉందన్నారు. ప్రతిరోజు వందలాది మంది రైతులు కార్యాలయం వద్ద పడిగాపులు కాస్తున్నారని, సంబం ధిత అధికారులు క్యాంపుకు వెళ్లిన సమయంలో క్రింద స్థాయి సిబ్బంది ద్వారా వాటిని సేకరించి వాటిని పరిశీలించి, రైతులకు అవసరమైన రికార్డులు అందించేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా రైతులు కోరారు. ఉన్నతాధికారులు క్యాంపులో ఉన్న సమయంలో కార్యాలయంలోని సిబ్బంది రైతులు అందిస్తున్న వినతిపత్రాలను స్వీకరించడానికి విముఖత వ్యక్తం చేస్తున్నారని తద్వారా రైతులు తప్పని పరిస్థితుల్లో మండు వేసవిలో ఎదురు చూడాల్సిన పరిస్థితి నెలకొంది అన్నారు. పంట రుణాల రెన్యువల్స్ కు అవసరమైన వన్ బి అడంగల్ లో లను రైతులకు సకాలంలో అందించేలా తాము సహకరిస్తున్నామని తాసిల్దార్ నారాయణస్వామి తెలిపారు.

## తాగునీటి సమస్యను తీర్చిన నల్లమాడ సర్పంచ్



నల్లమాడ ,మేజర్ న్యూస్ : నల్లమాడ పంచాయతీలోని గ్రామాల్లో తాగునీటి సమస్య వచ్చిన వెంటనే సమస్య తెలియ జేస్తే వెంటనే స్పందించి పరిష్కారానికి చర్యలు చేపడుతున్న ట్లు గ్రామస్తులు వ్యక్తం చేస్తున్నారు. అసలే వేసవి కాలం కావడంతో తాగునీటి బోరు బావులు, స్టార్టర్లు, మోటర్లు నిత్యం ఏదో ఒక గ్రామంలో మర మ్మతుల కు వస్తున్నాయి. ప్రజలకు ఎటువంటి ఇబ్బం దులు కలగకుండా తాగునీటి సమస్య పరిష్కారానికి మెకానిక్ ల ద్వారా అక్కడికక్కడనే సర్పంచ్ భారతి చాంప్లా నాయక్ పరిష్కరిస్తున్నారు. దీంతో తాగునీటి ఎద్దడి పంచాయతీ వ్యాప్తంగా ఎక్కడ రాకుండా ముందస్తు ప్రణాళిక ఏర్పాటు చేసి ప్రజలకు తాగు నీటి సమస్య రాకుండా చూస్తుండడంతో సర్పంచ పంచాయతీ కార్యదర్శి విశ్వనాథ్ రెడ్డికి అభినందనలు తెలియజేస్తున్నారు. నల్లమాడలో సల్లాపు రమ్మ గుడి వద్ద ఉన్న సింగల్ ఫేస్ మోటర్ పూర్తిగా దెబ్బతినడంతో అస్థానంలో కొత్త త్రీఫేస్ త్రీ హెచ్ పి మోటర్, స్టాటరు, నాలుగు పోల్ కు లైన్ కేబుల్ వైరు అమర్చి వేసవికాలంలో ప్రజల దాహార్తి తీర్చడం జరిగింది. అదేవిధంగా బీసీ హాస్టల్ మరికొన్ని ప్రాంతాల్లో నూతన బోరుబావులు ఏర్పాటు చేసి ప్రజలకు తాగునీటి ఎద్దడి రాకుండా చర్యలు చేపడుతున్నారు.

## హజ్ యాత్రికులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోని కూటమి ప్రభుత్వం

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే రాష్ట్రం నుండి హజ్ యాత్రకు వెళ్లే ముస్లింలకు ఒక్కొక్కరికి లక్ష రూపాయలు ఆర్థిక సహాయం చేస్తామని ఎన్నికల మేనిఫెస్టో, ప్రజాగళంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేక హాజీలకు మొండి చెయ్యి చూపడం శోచనీయమని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గ్రీవెన్స్ జిల్లా అధ్యక్షులు బాకే హబీబుల్లా శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్రము నుండి దాదాపుగా 1600 మంది హాజీలు పవిత్ర హజ్ యాత్రకు ఈ నెల 30 నుండి హజ్ యాత్రకు బయలు దేరుతున్నారని, విజయవాడలో హజ్ హౌస్ నిర్మిస్తామని మాట ఇచ్చిన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం కావస్తున్నా ఇప్పటి వరకు హజ్ హౌస్ విషయాన్ని పట్టించు కోవడంలేదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఇప్పటికైనా హజ్ యాత్రికులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు.

## ప్రపంచ మలేరియా దినోత్సవం

లేపాక్షి, మేజర్ న్యూస్ :స్థానిక మండల కేంద్రం లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ మలేరియా దినోత్సవ కార్యక్రమాన్ని వైద్యాధికారి వెంకట చిరంజీవి ఆధ్వర్యంలో శుక్రవారం లేపాక్షి గ్రామంలో ఆరోగ్య సిబ్బంది ర్యాలీ నిర్వహించడం జరిగింది. 'మలేరియా అంతం మనతోనే ' అనే నినాదం తో మలేరియా జ్వరం వలన కలిగే నష్టాలు, నివారణ, నిర్మూలన చర్యలు పరిసరాల పరిశుభ్రత గురించి, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించ డమైనది. ఈ కార్య క్రమంలో సి హెచ్ ఓ సీతామహాలక్ష్మి, ఎంపిహెచ్ఈఓ సుబ్రమణ్యం, పి హెచ్ ఎన్ భాగ్యలక్ష్మి, వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఐసిఐసిఐ ప్రతినిధులు.. జేఎన్టీయూ డైరెక్టర్ల సంయుక్త సమావేశం



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనంతపురం ఉపకులపతి కాన్ఫ రెన్స్ హాలులో శుక్రవారం ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన రావు అధ్యక్షతన ఐసీఐసీఐ ఫౌండేషన్ వారితో యూనివర్సిటీ డైరెక్టర్లు, హెచ్ ఓ డి ల తో సంయుక్త సమావేశం జరిగింది. సమావేశంలో ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన రావు మాట్లాడుతూ.. ఐసీఐసీఐ వారు కార్పోరేట్ సోషియల్ రెస్పాన్సిబిలిటి ఫండ్స్ సంబంధించి జేఎన్టీయూఏ కళాశాల విద్యార్థులకు అధ్యాపకులకు దిశానిర్దేశం చేశారు. ఐసీఐసీఐ ఫౌండేషన్ డెవలప్ మెంట్ ఆఫీసర్ ఆర్. శరత్ కుమార్ మాట్లాడుతూ.. ఐసీఐసీఐ సి ఎస్ ఆర్ ఫండ్స్ మార్గ దర్శకాలు గురించి అధ్యాపకులతో విపులంగా చర్చించారు. అనంతరం రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. కృష్ణయ్య డిపిపి ఆచార్య ఎస్.వి. సత్యనారాయణ మాట్లాడుతూ.. కార్పోరేట్ సోషియల్ రెస్పాన్సిబిలిటి ఫండ్స్ యొక్క నిధులను సద్వినియోగం చేసుకొని యూనివర్సిటీ అభివృద్ధికి తోడ్పడాలని అధ్యాపకులకు దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. కృష్ణయ్య, వీసీ ఓఎస్డి ఆచార్య ఎన్. దేవన్న, ఆచార్య ఎస్.వి. సత్యనారాయణ, ఆచార్య పి.ఆర్. భానుమూర్తి, ఆచార్య నాగప్రసాద్ నాయుడు, ఆచార్య జి.వి. సుబ్బారెడ్డి, ఆచార్య బి. ఈశ్వర్ రెడ్డి, ఆచార్య వైశాలి ఘోర్పడే, ఆచార్య జి. ప్రశాంతి, ఆచార్య ఆర్. కిరణ్మయి, ఆచార్య పద్మ సువర్ణ, ఆచార్య వి.బి, చిత్ర, ఆచార్య సి. శోభాబిందు, కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి. చెన్నారెడ్డి, ఎమ్ బి ఏ విభాగాధిపతి ఆచార్య బి. చంద్ర మోహన్ రెడ్డి, హెచ్ ఓ డి లు ఆచార్య భువన విజయ , డాక్టర్ ఎం. రామ శేఖర్ రెడ్డి , డాక్టర్ కళ్యాణ్ కుమార్, డాక్టర్ కళ్యాణి రాధ , డాక్టర్ జి. మమత , డాక్టర్ అజిత , డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ జరీన, డాక్టర్ బి. ఓం ప్రకాశ్ పాల్గొన్నారు.

## ముష్కరుల దిష్టిబొమ్మలు దగ్ధం



పెద్దవడుగూరు మేజర్ న్యూస్ : మండలం కేంద్రంలోని కిష్టిపాడు గ్రామంలో సిపిఐ నాయకుల ఆ ధ్వర్యంలో 26 మం దిని పొట్టన పెట్టుకున్న ముష్కరుల దిష్టిబొమ్మలను దహనం చేశారు పహల్గాం ప్రాంతంలో దాడులకు తెగబడ్డారని సీపీఐ సీనియర్ నాయకులు ఎద్దుల సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ అమాయకులైన టూరిస్టులను చంపడం చాలా దుర్మార్గము, ఉగ్రవాదులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ దాడిలో మృతి చెందిన వారికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐమండల సహాయకార్యదర్శి పోలారంగస్వామి, రైతుసంఘము నియోజకవర్గ అధ్యక్షులు ఆదినారాయణ,అల్లాబకాష్ , ముత్యాలరెడ్డి, ఆదిరంగారెడ్డి, రంగస్వామి, వెంకటరాముడు, బద్రీరామాంజినేయులు, నారాయణ,ప్రజా సంఘాల నాయకులు. తదితరులు పాల్గొన్నారు.

## రౌండ్ టేబుల్ సమావేశ కార్యక్రమాన్ని జయప్రదం చేద్దాం

### - నియోజకవర్గ ముస్లిం ఐక్యవేదిక అధ్యక్షులు వసీం బేగ్

మడకశిర మేజర్ న్యూస్: స్థానిక పట్టణంలోని అమరాపురం ప్రధాన రహదారి వద్ద ఉన్న ఏ వి.ఆర్ ఫంక్షన్ హాల్ వద్ద ఇదే నెల 28 వ తేదీ న ఏపీ వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తామని నియోజకవర్గ ముస్లిం ఐక్యవేదిక అధ్యక్షులు వసీం బేగ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ, ఈ రౌండ్ టేబుల్ కార్యక్రమానికి అధ్యక్షులుగా ఆనందంగారెడ్డి, ఏ శ్రీనివాసులు రేకులకుంట హనుమంత రాయుడు అన్ని రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలతో పాటు వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక రాష్ట్ర అధ్యక్షులు బి నారాయణ, ఉపాధ్యక్షు డు కేవీ రమణ, జిల్లా అధ్యక్షులు గంటల నారాయణరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరవుతారని ఆయన తెలిపారు. హంద్రీనీవా కాలువ వెడల్పు చేయాలని ఈ ప్రాంతంలో రిజర్వులు ఏర్పాటు చేయాలని వంద టీఎంసీలు నీళ్లు ఈ ప్రాంతాలకు వచ్చే విధంగా పోరాడాల న్నారు.. అనంతరం రౌండ్ టేబుల్ సమావేశ ఆహ్వాన పత్రికలను టీవీఎస్ మంజునాథ్ చేతుల మీదుగా శుక్రవారం వారు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ శ్రీనివాసులు నాయకులు రేకులకుంట హనుమంత రాయుడు, నియోజకవర్గ ముస్లిం ఐక్యవేదిక అధ్యక్షులు వసీం బేగ్, అంజలి చౌడరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## కస్తూరి రంగన్ మృతి తీరనిలోటు

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ఇస్రో మాజీ చైర్మన్ డాక్టర్ కె.కస్తూరి రంగన్ మృతి దేశానికి తీరనిలోటని ప్రముఖ సామాజిక వేత్త, కేంద్ర ప్రభుత్వ "రాజ్యమహిళా సమ్మాన్" అవార్డు గ్రహీత నల్లాని రాజేశ్వరి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) చైర్మన్గా తొమ్మిది సంవత్సరాలు మన దేశ అంతరిక్ష కార్యక్రమాలను విజయవంతంగా నడిపించారన్నారు. దాదాపు తొమ్మిదేళ్ల పాటు ఇస్రో చైర్మన్గా పనిచేసిన ఆయన 2023 ఆగస్టు 27 న పదవీ విరమణ చేశారన్నారు.

## కూటమి ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు



శింగనమల,మేజర్ న్యూస్ :రాష్ట్ర వ్యాప్తంగా పలు దేవాలయాల్లో పనిచేస్తు న్న నాయి బ్రాహ్మణులకు వేతనం 20 వేల నుంచి 25 వేలకు పెంచడ సంతోషకరమని నాయి బ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ యం. ఆదినారాయణ తెలియజే శారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఐటీ,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి వీరందరికి రాష్ట్ర నాయి బ్రాహ్మణ సోదర, సోదరీమణుల తరుపున ప్రత్యేక ధన్యవాదాలను తెలియజేశా రు. నాయి బ్రాహ్మణుల అభివృద్ధి సీఎం చంద్రన్న తోనే సాధ్యం అని మరొక్కసారి రుజువైందని అన్నారు.ఆలయాల్లో పనిచేసే నాయి బ్రాహ్మణులకు నెలవారీ భృతిని రూ.20 వేల నుంచి రూ.25 వేలకు పెంచుతూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసి 44, 6-ఏ కేటగిరీ కింద దేవాలయాలలోని కేశఖండనలో పని చేస్తున్న వారికి వర్తించేలా జీవో జారీ చేసిందని తెలిపారు. కూటమి ప్రభుత్వానికి నాయి బ్రాహ్మణ కుటుంబాల తరుపున ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## గౌరవ డాక్టరేట్ అందుకున్న అక్కులప్పకు సన్మానం



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: సామాజిక సేవా కార్యక్రమాలు, ప్రజల హక్కుల కోసం చేసిన పోరాటాలను గుర్తించి... ఇటీవలే తమిళనాడు చెందిన ప్రముఖ యూనివర్సిటీ నుంచి ఎమ్మార్పీఎస్ రాయలసీమ రాష్ట్ర అధ్యక్షులు అక్కులప్ప ఇటీవల గౌరవ డాక్టరేట్ అందుకున్నారు. విషయం తెలుసుకున్న ఎమ్మార్పీఎస్ నాయకులు , కార్యకర్తలు ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు అక్కులప్ప, ఆయన సతీమణి వసంతను గురువారం సాయంత్రం ఆయన నివాసంలో ఎమ్మార్పీఎస్ నాయకులు శాలువా కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ కర్ణాటక రాష్ట్ర గౌరవ అధ్యక్షులు రాయదుర్గం ఈశ్వరయ్య, మహిళా అధ్యక్షురాలు శకుంతల మ్మ లక్ష్మీనారాయణ, ప్రభాకర్ ,రుద్రంపేట వెంకట రాముడు, రామాంజనేయులు, సుజాత, పార్వతీ, పూజ రాజశేఖర్ ఉన్నారు.



## వికలాంగుల పింఛన్ల రివెరిఫికేషన్ కార్యక్రమం

మడకశిర మేజర్ న్యూస్ : స్థానిక పట్టణంలోని ప్రభుత్వ ఏరియా హాస్పటల్ వద్ద శుక్రవారం డాక్టర్ ఎల్లోజి ఆధ్వర్యంలో ఉదుగురు ,వలస గ్రామ పంచాయితీ లకు చెందిన వికలాంగులకు పెన్షన్ రీ వెరిఫికేషన్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా వికలాంగుల అంగవైకల్యంబట్టి పింఛన్ల అర్హత శాతాన్ని నిర్ణయించడం ద్వారా అర్హత కలిగిన ప్రతి వికలాంగుడు పింఛన్ ను పొందవచ్చునన్నారు.. ఈ కార్యక్రమం లో దాదాపు 48 మంది వికలాంగులకు పింఛన్ల రి వెరిఫికేషన్ చేశామని డాక్టర్ ఎల్లోజి తెలిపారు. ఈ కార్యక్రమంలో, డి ఆర్ డి ఎ/వెలుగు సీసీ టి మంజునాథ, వెంకటేష్, వెల్ఫేర్ అసిస్టెంట్స్ శంకర్,దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రవాదుల దాడిపై కొవ్వొత్తులతో నిరసన



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్: స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద శుక్రవారం రాత్రి ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఇటీవల జరిగిన ఉగ్రవాదుల దాడిలో 26 మంది భారతీయులు చనిపోయారు. వారి ఆత్మకు శాంతి కలగాలని, భవిష్యత్తులో ఇలాంటి దాడులు జరగకుండా భారతీయులందరూ ఐక్యతగా ఉండాలని ఎమ్మార్పీఎస్ నాయ కులు కొవ్వొత్తులు ప్రదర్శిస్తూ వారి నిరసన తెలియజేయడంతో పాటు మృతుల ఆత్మకు శాంతి ప్రార్థించారు. ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు, రామాంజనేయులు, నాయకులు అంజనప్ప, ఎం ఈ ఎఫ్ నాయకులు నర్సింహులు, ఎర్రదొడ్డప్ప, బాబన్న, రామకృష్ణ, లక్ష్మీపతి, అనిల్, వెంకటరాముడు తో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఉగ్రవాదుల కాల్పుల్లో మృతులకు ఎంఈఎఫ్ నివాళి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:జమ్మూ కశ్మీర్ లోని పహల్ గాం ప్రాంతంలో పాకిస్థాన్ ఉగ్రవాదులు జరిపిన తుపాకుల కాల్పుల్లో మృతి చెందిన భారతీయులకు శుక్రవారం నగరంలో మాదిగ ఉద్యోగుల సమాఖ్య (ఎం ఈ ఎఫ్) ఆధ్వర్యంలో టవర్ క్లాక్ వద్ద కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి నివాళులు అర్పించారు. అనంతరం మృతుల కుటుంబాలకు సానుభూతిని ప్రకటించారు ఎంఈఎఫ్ జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బండారు శంకర్ మాట్లాడుతూ 1972 లో భారత్, పాకిస్థాన్ దేశాల మధ్య కుదిరిన సిమ్లా ఒప్పందాన్ని పాకిస్థాన్ అతిక్రమించి, ఇటీవల పహల్ గాంలో పాక్ ఉగ్రవాదులు తుపాకులతో భీకర దాడులు జరిపి 28 మంది భారతీయులను ఘోరంగా హతమార్చడాన్ని ఖండించారు. పాకిస్థాన్ తన ఉగ్రవాదులను భారతదేశం వైపు ఉసిగొల్పి యుద్ధ వాతావరణాన్ని సృష్టించడం సరికాదన్నారు.గతంలో జరిగిన ద్వైపాక్షిక నిర్ణయాలను ఉల్లంఘించడం వల్ల పాకిస్థాన్ తీవ్రంగా నష్టపోయే పరిస్థితికి దారి తీస్తుందన్నారు. పాకిస్థాన్ కు జీవనాడిగా ఉన్న సింధునది ప్రవాహాన్ని భారత్ అడ్డుకుంటే పాకిస్థాన్ అన్నిరంగాల్లో నష్టపోవడం ఖాయమన్నారు. ఈకార్యక్రమంలో ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు బండారు కదిరప్ప మాదిగ, ఎం ఈ ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యుడు సాకే అమర్ నాథ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హనుమంతరావు, ఎమ్మార్పీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బండారు చంద్రశేఖర్ , యువసేన జిల్లా అధ్యక్షులు బాణాసి శీనా ఎం ఈ ఎఫ్ జిల్లా అధ్యక్షులు మన్నెపాకుల రమేష్, ఎం ఎస్ ఎఫ్ జిల్లా కన్వీనర్ మంజు , ఎం ఇ ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ కుమార్, కోశాధికారి దేవర పుల్లన్న , జిల్లా ఉపాధ్యక్షులు గంగన్న, వెంకటేశులు ,గోవిందు తదితరులు పాల్గొన్నారు.



# ఆర్‌డిటి సేవలు కొనసాగేలా సాయం అందించాలి

## - బోడే రామచంద్ర యాదవ్‌ను కలిసిన ఆర్డిటి ప్రతినిధులు

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :కేంద్ర ప్రభుత్వం చేపట్టిన నూతన విధానం కారణంగా ఆర్డిటి సమస్య పేదలకు అందిస్తున్న సేవలు తాత్కాలికంగా నిలిచిపోయే ప్రమాదం ఉందని, ఆర్ డి టి సేవలు నిరంతరాయంగా కొనసాగేలా సాయం అందించాలని శుక్రవారం రాష్ట్ర బీసీ వై పార్టీ అధినేత బోడే రామచంద్ర యాదవ్ ని కోరినట్లు ఆర్ డి టి సంస్థ డైరెక్టర్ మహమ్మద్ రఫీక్, చిన్న గాని నరసింహ యాదవ్ తెలిపారు. కరువు సీమలో ఆడిడి సంస్థ నిరుపేదల సంక్షేమం అభివృద్ధి, విద్యా వైద్య సేవలు, మహిళా సాధికారత కోసం, ఎస్సీ ఎస్టీ రైతాంగ అభివృద్ధి కోసం, మహిళల స్వయం సమృద్ధి కోసం చేతివృత్తుల లో శిక్షణ ఇస్తూ వారి ఆరోగ్య పరిరక్షణకు, వారి ఆర్థిక అభివృద్ధికి పాటుతోందఅన్నారు. నిరుపేద విద్యార్థులకు ఉన్నత విద్యా అవకాశాలు, నిరుపేదలకు ఉచిత వైద్య సదుపాయం వంటి సేవలు అందిస్తోందని, ఈ సమస్త పై వేలాది నిరుపేద కుటుంబాలు



ఆధారపడి ఉన్నా యని, ప్రస్తుత పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన విధానం కారణంగా తాత్కాలికంగా సేవలో నిలిచి పోయే ప్రమాదం ఉందని, ఆర్ డి టి సంస్థ అం దిస్తున్న సేవలు నిరంత రాయంగా కొనసాగేలా పార్టీ తరపున సాయం అందించాలని కోరడం జరిగిందన్నారు. దీనికి సానుకూలంగా స్పందించిన బోడే రామచంద్ర యాదవ్ ఢిల్లీలోని పెద్దలతో సంప్రదించి తగు చర్యలు తీసుకొన డానికి సాయం అందిస్తానని తెలిపినట్లు వారు తెలిపారు.

# అంబేద్కర్ ఆలోచనలకు అనుగుణంగానే దేశంలో పాలన

## - అంబేద్కర్ జయంతి ఉత్సవాల మేధావుల సదస్సులో బిజెపి నేతలు

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : భారతరత్న, రాజ్యాంగ నిర్మాత డా "బిఆర్ అంబేద్కర్ జయతి వేడుకలు సందర్భంగా "మేధావుల సదస్సు" (జిల్లా సెమినార్) కార్యక్రమం శుక్రవారం నగరంలోని ఓ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ పీవీఎన్ మాధవ్, బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు డా "అంబేద్కర్ పోగ్రామ్ రాయలసీమ ఇంచార్జ్ సంధి రెడ్డి శ్రీనివాసులు, బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ హాజరయ్యారు. తొలుత అంబేద్కర్ చిత్రపటానికి బిజెపి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దళిత కుటుంబంలో జన్మించినప్పటికీ... ఎన్నో అవమానాలు, వివక్ష ఎదుర్కొని ... న్యాయ విద్యను అభ్యసించి దేశానికి రాజ్యాంగాన్ని అందించిన ప్రపంచ మేధావి అని కొనియాడారు. ఆయన రచించిన రాజ్యాంగమే దేశంలో నేటికీ అమలవుతుందని కొనియాడారు. ప్రధాని మోడీ నేతృత్వంలోని దేశంలో బిజెపి పరిపాలన అంబేద్కర్



ఆలోచనలకు అనుగుణంగా పాలన సాగిస్తున్నట్లు తెలిపారు. దళితుల సంక్షేమం, అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి, అంబేద్కర్ ప్రోగ్రాం జోనల్ ఇంచార్జ్ ఎం శాంత కుమార్, ఎస్సీ మోర్చా నాయకులు సాకేశివశంకర్ , ప్రభుకుమార్ , మలోభులు, రవిరాజా, మల్లిక, మిట్టా రాజా, రాజేష్, ఆశావాది రవికుమార్, పార్టీ నాయకులు ,ప్రజా సంఘాల నాయకులు, న్యాయవాదులు ,ప్రముఖులు పాల్గొన్నారు.

## శాంతి యుత కొవ్వొత్తుల ర్యాలీ



నల్లమాడ, మేజర్ న్యూస్ :జమ్మూ-కాశ్మీర్‌లో ఉగ్రదాడిని నిరసిస్తూ మృతులకు సంతాపంగా శుక్రవా రం రాత్రి నల్లమాడ మండల కేంద్రంలో మూడు రోడ్ల కూడలి నుంచి బస్టాండ్ లో శాంతి యుత కొవ్వొత్తులతో మండల టిడిపి యూత్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహిం చారు. నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి మృతి చెందిన పర్యాటకుల కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోట్ల మంజునాథరెడ్డి ,బుట్టి నాగభూషణ నాయుడు, మైలే రామచంద్ర, పూల రామయ్య, శివారెడ్డి, ఎరికే నరసింహయ్య, ప్రకాష్, సర్వేయర్ గంగాధర్, ఈశ్వరయ్య ,అగ్గి రాముడు, దామోదర్, జనార్ధన, ఉన్నారు.

## మలేరియా దినోత్సవంపై ర్యాలీ

అగళి మేజర్ న్యూస్: ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా అగళి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు శివానంద,గాయత్రీ ల ఆధ్వర్యంలో శుక్రవారం ఆసుపత్రి సిబ్బంది గ్రామపురవీధుల గుండా బ్యానర్ పట్టుకుని ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శివానంద మాట్లాడుతూ దోమల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. దోమ కాటు వల్ల మలేరియా,డెంగ్యూ వ్యాధులు సంభవిస్తాయని,ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని, సాయంత్రం వేళ వేపాకు పొగ రూపంలో దోమలను పారదోలవచ్చని, ప్రతి శుక్రవారం డ్రైడేగా పాటించాలని గ్రామ ప్రజలకు వివరించారు. తీవ్రమైన చలి జ్వరము,రోజు విడిచి రోజు జ్వరం రావడం తీవ్రమైన తలనొప్పి మలేరియా లక్షణాలని, ఈ లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యాధికారిని సంప్రదించి వ్యాధి నిర్ధారణ పరీక్ష చేయించుకోవాలని, ఈ కార్యక్రమంలో డాక్టర్లు శివానంద,గాయత్రి, పిహెచ్ఎన్ లక్ష్మీదేవి, సూపర్వైజర్ లు నర్సారెడ్డి, జయమ్మ,భూషణ్ నాయక్ ఏఎన్ఎంలు ఆసుపత్రి సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిరాడంబరంగా జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భవాని రవికుమార్ జన్మదిన వేడుకలు...

### - భవాని యువసేన ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం

### - సర్వజన ఆస్పత్రి, పాతూరు టీబి హాస్పిటల్‌లో అన్నదానం...



అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : జమ్ము కాశ్మీర్ పహల్గావ్ ఉగ్రవాద దాడికి నిరసనగా జనసేన అధ్యక్షులు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు మూడు రోజులపాటు సంతాప దినాలు నిర్వహిస్తున్న నేపథ్యంలో జనసేన రాష్ట్ర కార్యనిర్వహణ ప్రధాన కార్యదర్శి భవాని రవికుమార్ జన్మదిన వేడుకలు నిరాడబరంగా నిర్వహించారు. భవాని రవికుమార్ ఆదేశాల మేరకు భవాని యువసేన ఆధ్వర్యంలో సేవ కార్యక్రమాలకు మాత్రమే పరిమితమయ్యారు. శుక్రవారం నగరంలోని వివిధ ప్రాంతాల్లో మొక్కలు నాటారు. పాతూరు టీబీ హాస్పిటల్, అనంతపురం సర్వజన ఆస్పత్రి వద్ద అన్నదానం చేశారు. శ్రీహిత బ్లడ్ బ్యాంకులో రక్తదానం, పాదచారులకు కలింగర పండ్లు మజ్జిగ పంపిణీ చేశారు. అదేవిధంగా పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో మూగ జీవాలకు నీటి తొట్టెలు ఏర్పాటు చేశారు. ప్రధాన రహదారులపై తోపుడుబండ్లతో వ్యాపారం చేసుకునే వారికి ఎండ వేడిమిని తట్టుకునే విధంగా పెద్ద పెద్ద గొడుగులను అందజేశారు.



# బండారు లీలావతి గురించి అసలు నిజాలు మీకు తెలుసా..!

## టిడిపి కోసం సైనికురాలిగా పనిచేసిన బండారు లీలావతి









**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల నియోజకవర్గంలో టిడిపి అభివృద్ధి కోసం దశాబ్దల కాలం నుంచి అలుపెరగని సైనికురాలిగా బండారు లీలావతి పని చేస్తున్నారు. దశాబ్దాల కాలం నుంచి రాజకీయాలలో ఆటుపోట్లను తట్టుకుంటూ వారి మామ బండారు నారాయణస్వామి చూపిన దారిలో బండారు రవికుమార్ తో కలిసి నడుస్తూ వస్తున్నారు. ఆయన పేరుమీద బండారు నారాయణస్వామి ఛారిటబుల్ ట్రస్టు పేరుతో శింగనమల నియోజవర్గ వ్యాప్తంగా పలుసేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు. బండారు నారాయణస్వామి టిడిపి లో కొనసాగుతూ దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు ముఖ్య శిష్యుడుగా ఉండేవారు. ఎన్టీఆర్ అనంతరం చంద్రబాబు నాయుడుకి ముఖ్య శిష్యుడుగా ఉంటూ ఆయన చెప్పిన విధంగా రాజకీయాలలో నడుచుకుంటూ వుండేవారు. బండారు నారాయణస్వామి మరణానంతరం బండారు కుటుంబ సభ్యులు బండారు రవికుమార్, లీలావతి కుటుంబ సభ్యులు అంతా కూడా టిడిపి పార్టీలో కొనసాగుతూ వస్తున్నారు. టిడిపి లో నమ్మకంగా ఉన్న కుటుంబం బండారు కుటుంబం.

. 2014 నుంచి 2020 4 వరకు కూడా అప్పటినుంచి ఇప్పటివరకు బండారు నారాయణస్వామి ఛారిటబుల్ ట్రస్టు పేరుమీద పేదలకు,నిరుపేదలకు పలు సేవా కార్యక్రమాలు కొనసాగిస్తూ వస్తున్నారు.

### సేవా కార్యక్రమాలతో ప్రజలకు చేరువా..

2014-015 సంవత్సరాలలో ప్రజలకు పలు సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజలకు చేరువయ్యారు.పలు ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకోసం మంచినీరు, తాగునీటి ట్యాంకులను ఏర్పాటు చేయించారు. ఆటస్థలాలను శుభ్రం చేయించారు.బండారు లీలావతి 2016 సంవత్సరంలో శింగనమలలో అతి పురాతనమైన శ్రీ ఆత్మరాముని దేవాలయంలో భద్రాది రామయ్య కళ్యాణం తరాహాలో శింగనమల రామాలయంలో ముత్యాల తలంబ్రాలతో సీతారాముల కళ్యాణం నిర్వహించడం జరిగింది.

### టిడిపి సీనియర్ నాయకురాలు బండారు లీలావతి..

ముఖ్యంగా బండారు లీలావతి శింగనమల మండల కేంద్రంలో పుట్టి పెరగడంతో పాటు ఇక్కడ చదువుకొని ఇక్కడ ఏన్నో సేవా కార్యక్రమాలు చేపట్టారు. అతి ప్రాతనమైన చరిత్రలో నిలిచిన శ్రీ రుష్యశృంగమహాముని స్వామి కొండపైకి 2016 లోనే లక్ష యాభైవేల రూపాయలు విలువ చేసే వంట సామాగ్రి వస్తువులు అందించడం జరిగింది. అదేవిధంగా గొల్లగేర్ లోని అక్బర్ సామి చావిడి నిర్మాణానికి 50వేల రూపాయలు అందించిన ఘనత బండారు లీలావతికి దక్కుతుంది. తరిమెలలోని సీతారాముల దేవాలయానికి 25వేల విలువచేసే మైక్ సెట్ అందించడం జరిగింది.ఏన్నో దేవాలయాల అభివృద్దికి,విగ్రహాల ఏర్పాటుకు ఆర్థిక సహాయం అందించారు.నిరుపేదల కుటుంబాలకు నిత్యవసర సరుకులు అందించడంతోపాటు పలు దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు ఆర్థిక సాయం అందిస్తూ వచ్చారు .యువత ఉత్సాహపరచడానికి క్రికెట్ ,వాలీబాల్ టోర్నమెంటులు నిర్వహించడంతోపాటు ఎంతోమంది





ఉన్నత విద్యను అభ్యసించడానికి ఆర్థిక సహాయం అందించిన ఘనత బండారు కుటుంబం మరియు బండారి లీలావతికి దక్కుతుంది.అలాంటి బండారు లీలావతిపై ఇప్పుడు షాడో ఎమ్మెల్యే అంటూ కొంతమంది విమర్శలు చేస్తుండటం చూస్తుంటే వారికి బండారు లీలావతి పార్టీకోసం కష్టపడి పనిచేసినట్లు తెలియదమో పాపం అన్నట్లుంది. బండారు కుటుంబంలో ఓ సభ్యురాలైన బండారు లీలావతి అప్పటినుంచి ఇప్పటివరకు టిడిపి పార్టీ కోసం నియోజకవర్గ ప్రజలకు కోసం అహర్నిశలు పనిచేసిన ఘనత ఆమెకు దక్కినపుడు ఇప్పుడు శింగనమల నియోజకవర్గ అభివృద్దికి నిర్ణయాలు తీసుకుంటే తప్పేంటని పలువురు సీనియర్ నాయకులు చర్చించుకుంటున్నారు.

బండారు కుటుంబం కష్టాన్ని గుర్తించిన టిడిపి 2019 ఎన్నికలలో బండారు శ్రావణిశ్రీ కి టికెట్ కేటాయించడం జరిగింది. 2019 ఎన్నికలలో రాష్ట్ర వ్యాప్తంగా టిడిపి పార్టీ చాలా చోట్ల ఓడిపోవడం జరిగింది.శింగనమల నియోజకవర్గంలోను 2019 ఎన్నికలలో బండారు శ్రావణి శ్రీ పై ఓడిపోవ జరిగింది.

ఓడిపోయామని కుంగి పోకుండా టిడిపి నాయకులు, కార్యకర్తలు తమ కుటుంబం అని వారికి ఏ కష్టం వచ్చిన అండగా వుంటామని తెలియజేస్తు బండారు ఛారిటబుల్ ట్రస్టు పేరుతో సేవా కార్యక్రమాలు కొనసాగిస్తూ వచ్చారు. టిడిపి కార్యకర్తలకు అండగా నిలుస్తూ 2024 ఎన్నికలలో తిరిగి టికెట్ సంపాదించి అనూహ్యంగా బండారు శ్రావణిశ్రీ విజయం సాధించారు. టిడిపి పార్టీ కోసం ఎన్నికలలోను క్రియాశీలకంగా పనిచేసిన బండారు లీలావతి బండారు శ్రావణి శ్రీ తో కలిసి అభివృద్ధి కోసం నిర్ణయాలు తీసుకుంటే ఏమిటి తప్పని శింగనమల నియోజకవర్గం ప్రజలు,టిడిపి కార్యకర్తలు, సీనియర్ నాయకులు,మేధావురు తెలియజేస్తున్నారు.










# 139వ "మేడే" ను జయప్రదం చేయండి

## కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా చేసే ఆర్ఎస్ఎస్ బిజెపి సర్కారు తెచ్చిన లేబర్ కోడ్ల రద్దుకై పోరాటాలను తీవ్రతరం చేద్దాం

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు పట్టణంలో శుక్రవారం న్యూ డెమోక్రసీ పార్టీ కార్యాలయంలో 139వ అంతర్జాతీయ శ్రామిక దినోత్సవం మే డే ను జయప్రదం చేయాలని గోడపత్రికలను విడుదల చేయడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి సురేష్ మాట్లాడుతూ బిజెపి, ఆర్ఎస్ఎస్ ప్రభుత్వం కార్మికులను, రైతంగాన్ని కార్పొరేట్లకు బానిసలుగా మార్చేందుకు నాలుగు లేబరు కోడ్లు, అగ్రి మార్కెటింగ్ చట్టాలు తీసుకొని వస్తున్నదని వాటిని వ్యతిరేకిస్తూ తమ న్యాయమైన సమస్యల పై పోరాడే కార్మికుల్ని, రైతులను అణిచివేతకు గురి చేస్తున్నది, ప్రశ్నించే గొంతుల పైన హిందూ మతోన్మాద ఫాసిస్టు ప్రభుత్వం అమానుష చర్యలకు పాల్పడడం జరుగుతున్నది. ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టి ఐక్యతను విచ్ఛిన్నం చేస్తున్నది. కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దు చేసి కార్మికులను బడా పెట్టుబడిదారులకు బానిసలుగా చేస్తూ లేబర్ కోడ్లు తీసుకురావడం జరుగుతున్నది. గత కార్మిక చట్టాలను కొనసాగించాలనీ, ఔట్సోర్సింగ్, కాంట్రాక్టు, స్కీం వర్కర్లను రెగ్యులరైజ్ చేయాలనీ, నియంత్రణ చేయాల్సింది గ్లోబల్ పెట్టుబడిని తప్ప గ్లోబల్ శ్రమశక్తిని కాదని తదితర డిమాండ్స్ కోసం ఉద్యమించాలని




ఐ.ఎఫ్.టీ.యు జాతీయ కమిటీ పిలుపునిస్తున్నది. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చెయ్యాలి, ప్రభుత్వ రంగ పరిశ్రమల అమ్మకాన్ని ఆపాలి, కనీస వేతనము నెలకు రూ.26,000లు ఇవ్వాలి, అసంఘటిత రంగ కార్మికులందరికీ ఉద్యోగ భద్రత, పిఎఫ్, ఈఎస్ఐ, పెన్షన్ తదితర చట్టబద్ధ హక్కులు అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు పట్టణ కార్యదర్శి రామాంజనేయులు, కమిటీ సభ్యులు రామ్ దాస్, నారాయణ, భాష, విశ్వనాథ్, జానయ్య, గోపి, కృష్ణ గడేకల్ రామాంజి తదితరులు పాల్గొన్నారు.




# మేరా భారత్ మహాన్

## అని చాటి చెబుదాం

### పిలుపునిచ్చిన మాజీ గ్రంథాలయ చైర్మన్ గౌస్ మోదీన్

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** మేరా భారత్ మహాన్ అని చాటి చెబుదామని మాజీ గ్రంథాలయ చైర్మన్ గౌస్ మోదీన్ పిలుపునిచ్చారు. శుక్రవారం నగరంలోని సాయి నగర్ మసీదులో కాశ్మీర్ ఘటనలో మృతి చెందిన వారికి నివాళులర్పించారు. ఉగ్ర దాడిని ఖండిస్తూ మసీదు ఆధ్వర్యంలో నిరసన ర్యాలీని నిర్వహించారు. ఇలాంటి దాడులకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మసీదు కమిటీ సభ్యులు, తాజ్ తదితరులు పాల్గొన్నారు.